ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 19 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 182 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ప్రభుత్వ ఆస్పత్రులపై బురదజల్లడం మానుకోండి

కెటిఆర్‌కు మంత్రి దామోదర ఘాటు హెచ్చరిక



### చిన్న, మధ్య తరహా

# పరిశ్రమలకు ఊతం



- -ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం
- -మహిళలు, పెట్టుబడిదారులకు ప్రోత్సాహం
- -ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కోసం కృషి
- -స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు శిక్షణ
- -ఎంఎస్‌ఎంఈ పాలసీ-2024 ఆవిష్కరణలో సిఎం రేవంత్




**హైదరాబాద్,సెప్టెంబర్18(అక్షరం న్యూస్):** కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోం దని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ను ఆవిష్కరించాం. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వచ్చాయి.చైనాతో పాటు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టాని వ్యాపార వేత్తలు భావిస్తున్నారు.తెలంగాణ వడ్డించిన విస్తరి లాంటిది. పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణానే బెస్ట్ ప్లేస్ అన్నారు. లంగాణకు మరిన్ని పెట్టుబడులు

### ఆలయ విశిష్టతకు భంగం వాటిల్లకుండా

# అభివృద్ధిపనులు

చారిత్రక ఆనవాళ్ళు దెబ్బతినకుండా జాగ్రత్తలు

ఆలయ పనుల పురోగతిపై మంత్రి సురేఖ సమీక్ష

**హైదరాబాద్,సెప్టెంబర్18(అక్షరం న్యూస్):** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో చేపట్టే అభివృద్ధి పనులు దేవాలయాల ప్రాశస్త్యం, క్షేత్ర విశిష్టతకు భంగం కలగకుండా, చారిత్రక ఆనవాళ్ళు దెబ్బతినకుండా జాగ్రత్తగా చేపట్టాలని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. రాష్టంలోని ప్రముఖ దైవ క్షేత్రాలైన కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ప్రగతి, వైటిడిఎ ఆధ్వర్యంలో యాదాద్రి దేవాలయ పురోగతికి చేపడుతున్న కార్యక్రమాలు, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్, పలు దేవాలయాల్లో



### జమిలి ఎన్నికలకు

# కేంద్రకేబినేట్ ఓకే

రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఆమోదం -రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు

న్యూఢిల్లీ,సెప్టెంబర్18: దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల



### పిల్లల భవిష్యత్ కోసం

# దీర్ఘకాలం పెట్టుబడి

అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభం



న్యూఢిల్లీ,సెప్టెంబర్18: పిల్లల కోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారంభించారు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారు ఈ పెన్షన్ ఖాతాను వినియోగించుకోవచ్చు. ఎన్‌పీ ఎస్ వాత్సల్య ఖాతాను ఆన్‌లైన్‌లో లేదా బ్యాంక్ శాఖను లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలో కనీసం రూ.1000 మదుపు చేయొచ్చు. ఎన్‌పీఎస్ విత్‌డ్రాలకు సంబంధించి మార్గ దర్శకాలను రూపొం దిస్తున్నారు. భవిష్యత్‌లో మంచి ప్రతిఫలం అందుకోవాలనుకునేవారు ఎన్‌పీఎస్ ఖాతాను ఎంచుకోవచ్చని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎంపిక చేసుకున్నారని, వారి మదుపు విలువ రూ.13 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడులు


### కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

# పునరుద్ధరిస్తాం

ఎక్స్ వేదికగా ఓటర్లకు రాహుల్ వినతి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్18:** ఇండియా బ్లాక్‌కి ఓటు వేస్తే.. మీరు వేసే ఓటు జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. బుధవారం జమ్మూకాశ్మీర్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓటర్లను ఉద్దేశించి పోస్టు చేశారు. 'దేశ చరిత్రలో తొలిసారి జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదాను తొలగించి.. దాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ఇది మీ అందరి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే. ఇది జమ్మూకాశ్మీర్‌ను అవమానించడమే' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.





### రెండోరోజూ కొనసాగిన

# నిమజ్జనం

సజావుగా పూర్తి చేశామన్న సిపి సివి ఆనంద్

## డీఎస్పీగా నిఖత్ జరీన్

నియామక పత్రం అందచేసిన డిజిపి



### రాహుల్‌కు ప్రధాని మోడీ

# క్షమాపణలు చెప్పాలి

- -ఇష్టానుసారం వ్యాఖ్యలు చేయడం దారుణం
- -కాంగ్రెస్ పార్టీపై బీజేపీ కుట్రలును తిప్పికొడతాం
- - స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



# చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం

ఆకర్షించేందుకే ఎంఎస్ ఎంఈ పాలసీని తీసుకొచ్చామన్నారు. పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ లో పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు పెడతామన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ప్రతియేటా లక్ష మంది ఇంజనీరు బయటకు వస్తున్నారు.. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా చేస్తామ న్నారు. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర పక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవని రేవంత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్టీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు' అని సీఎం పేర్కొన్నారు. రైతన్నలు వ్యవసాయాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. 'రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. అయినా వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ప్రజల కోసమే పని చేసే సర్కారిది. ప్రజలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం అని రేవంత్ తెలిపారు. స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం. మహిళా సంఘాలకే స్కూల్ యూనిఫామ్ కుట్టు పని బాధ్యతలు ఇచ్చాం. యూనిఫామ్ ధరను రూ.25 నుంచి రూ.75 చేసి ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం. ఓ÷ూఓఇలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. వాటికి సంపూర్ణంగా సహకరిస్తాం అని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి ఎంఎస్ఎంఈల పాలసీని విడుదల చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎంఎస్ఎంఈల పాలసీ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో ఎంఎస్ఎంఈల్లో సాంకేతికతను వాడుకోవాలి. ఎంఎస్ఎంఈలను కాపాడుకోవాలని రాహుల్ గాంధీ కోరారు. ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈలు. ఈ పరిశ్రమలకు చెందిన 120 మంది ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నాం. హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ప్రభుత్వ విధానం. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సీఎం సంకల్పించారు. పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక వసతులతో ఎ÷-లాట్ ఫ్యాక్టరీస్ ఏర్పాటు చేస్తాం. కొత్తగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం నుంచి ఆర్థిక సాయం పొందేందుకు సాంప్రదాయ, ప్రత్యామ్నాయం మార్గాలు చూశాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆర్థిక పురోభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు జరిగేలా అందుబాటులోకి తీసుకొచ్చాం అని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలతోనే ఎంఎస్ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చాం. చాలా రాష్ట్రాల్లో ఎంఎస్ఎంఈలు మూతపడ్డాయి. ఇక్కడ ఇతర రాష్ట్రాలకు విభిన్నంగా రూపొందించారు. ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించిన శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు. ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎంఎస్ఎఈలు కీలకం. దేశ జీడీపీకి, రాష్ట్ర జీడీపీకి ఎంఎస్ఎంఈ ఎంతో తోడ్పడుతుంది. దాదాపు రూ. 80వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకు వచ్చాయి. భారీ పరిశ్రమలకు ఎంఎస్ఎంఈల నుంచి పలు ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

# ఆలయ విశిష్టతకు భంగం వాటిల్లకుండా అభివృద్ధిపనులు

సౌకర్యాల కల్పనపై సచివాలయంలో మంత్రి కొండా సురేఖ దేవాదాయశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు, వైటిడిఎ వైస్ చైర్మన్ కిషన్ రావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకన్న గౌడ్, డిఈఈ ఐశ్వర్య, వైటిడిఎ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్, కంచి కామకోటి వేదపాఠశాల ఛైర్మన్ గోవింద హరి, కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, దేవాలయాల ప్రగతికి చేపట్టే పనులు అటవీ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ తదితర శాఖల సమన్వయంతో ఎలాంటి ఆటంకాలు కొనసాగేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటి నివేదిక సమర్పించిన తర్వాత యాదగిరిగుట్ట గర్భగుడి విమాన గోపురం స్వర్ణతాపడం, వేదపాఠశాల నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో గోవింద హరి ఛైర్మన్ గా రాయగిరిలో 20 ఎకరాల్లో 43 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వేదపాఠశాలను నిర్మించనుట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. సిద్ధమైన అన్నదాన సత్రాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంతి సురేఖ తెలిపారు. యాదాద్రి దేవస్థానానికి రాకపోకల నిమిత్తం ఎగ్జిట్ ఫ్లై ఓవర్ పైనే ఆధారపడిన భక్తులకు నెట్వర్క్ ఆర్చ్ బ్రిడ్జ్ గొప్ప ఉపశమనం లభించనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు.స్టీల్ తో నిర్మించనున్న 64 మీటర్ల ఈ ఫ్లై ఓవర్ ఇండియాలోనే రెండవ అతి పొడవైన బ్రిడ్జ కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచ్చి పెడుతుందని మంత్రి అన్నారు. 3 నెలల్లో ఈ లింకింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టేలా మంత్రి సురేఖ దిశా నిర్దేశర చేశారు. ఖచ్చితమైన ప్రణాళికతో కీసరగుట్ట దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం రామప్ప దేవాలయం స్ఫూర్తితో కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానం, నాట్యమండపం, పరిసరాలను తీర్చిదిద్దాలని సూచించారు. దేవాలయం చుట్టూ ఉన్న లక్ష్మీనరసింహా, ఆంజనేయ, నాగదేవతల ఆలయాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి అభివృద్ధి పనులతో సంబంధమున్న ఆయా శాఖలకు పంపి ఆమోదం తీసుకోవా లన్నారు. శ్రావణమాసం, కార్తీక మాసాల్లో విశేషంగా భక్తులు స్వామివారిని దర్శించుకుంటు న్నందున భక్తుల తాకిడిని తట్టుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశర చేశారు. దేవాలయ ప్రాశస్త్యాన్ని వివరించే పుస్తకాల ముద్రణతో పాటు వెబ్సైట్ ను ఆధునీకరించాలని సూచించారు. దీర్ఘకాల మనగలిగేలా, భక్తులు, పర్యాటకులను ఆకట్టుకునేలా పర్యావరణహిత విధానాలను అనుసరిస్తూ పటిష్టంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. శ్రీరాముడు ప్రతిష్ఠించినట్లుగా చెప్పబడుతున్న కీసరగుట్ట దేవాలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సూచించారు. కులవృత్తులు, మహిళాసంఘాల సభ్యులకు దేవాదాయ శాఖ తరపున ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. చేర్యాల నకాషీ చిత్రకళ, పోచంపల్లి చేనేత, పట్టు వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేసే దిశగా కళాకారులను ప్రోత్సహించాలని సూచించారు. సవరణలతో కూడిన మాస్టర్ ప్లాన్ పై సమీక్ష అనంతరం సీఎంకు సమర్పించి వెంటనే పనులను ప్రారంభించనున్నట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గోదావరి నదీ తీరంలోనే భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కొలువై ఉన్నందున నదికి వరదలు వస్తే ఆ ముంపు ప్రభావం లేకుండా పలు దశల్లో చేపట్టిన పనుల వివరాలను కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి వివరించారు. ఈ దిశగానే అభివృద్ధి పనులు చేపట్టాల్సిందిగా మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలు, మహాపుష్కరాల సమయంలో లక్షలాదిగా వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపట్టాల్సిందిగా సూచించారు. యాదగిరి గుట్టతో పాటు భద్రాచలంలోనూ పూజా కార్యక్రమాలకు పూలు, తులసి వంటి పవిత్ర పత్రాలను బయటి నుంచి కొనకుండా దేవాలయ భూముల్లోనే వాటి పెంపకం చేపట్టేలా ఉద్యానవన శాఖ సహకారం తీసుకోవాలన్నారు. దేవాలయ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. దేవాలయాన్ని ఆనుకుని ఉన్న రోడ్డు విస్తరణలో భాగంగా కుసుమ హరనాథ దేవాలయం దెబ్బతినే పరిస్థితులుంటంతో ప్రత్యామ్నాయ మార్గాలను మంత్రి సురేఖ సూచించారు. దీని చుట్టూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వపరంగా అవసరమైన సహకారం అందించాలన్నారు. రాముడు దక్షిణ భారతదేశంలో తిరుగాడిన ప్రాంతాల వివరాలను వివరిస్తూ డిజిటల్ మ్యూజియం ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదించగా మంత్రి సురేఖ ఆమోదం తెలిపారు. ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు నిమిత్తం మంత్రి సీతక్కతో చర్చిస్తానని అన్నారు.

# రెండోరోజూ కొనసాగిన నిమజ్జనం

హైదరాబాద్,సెప్టెంబర్18(అక్షరం న్యూస్):

గణెళిశ్ నిమజ్జన కార్యక్రమం నగరంలో బుధవారం కూడా కొనసాగడం పోలీసులకు పరీక్ష పెట్టింది. ఎంతో పక్కాగా వ్యూహం రచించినా బుధవారం కూడా కొనసాగడంతో పోలీసులు ఇబ్బంది పడ్డారు. గణెళిశ్ నిమజ్జనం త్వరగా పూర్తిచేసేందుకు 25వేల మంది సిబ్బంది నిర్విరామంగా కృషి చేశారని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. రెండు షిఫ్టుల్లో పనిచేశారని చెప్పారు. గతేడాదితో పోలిస్తే ఈసారి పరిస్థితి మరింత మెరుగ్గా ఉందని తెలిపారు. బుధవారం ఉదయం 5 గంటలకి గణెళిశ్ శోభాయాత్ర చివరి భాగం ఎంజే మార్కెట్ వరకు చేరుకుందన్నారు. కొన్ని వాహనాలు మాత్రమే అప్రోచ్ రోడ్లలో ఉన్నాయని తెలిపారు. మొత్తం 11 రోజుల్లో లక్ష విగ్రహాలు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనమైనట్లు చెప్పారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని విభాగాల అధికారులకు అభినందనలు తెలిపారు. 8-9 గంటల మధ్య దాదాపు రోడ్లన్నీ సాధారణ ట్రాఫిక్ వెళ్లేందుకు వీలుగా అందుబాటులోకి వస్తాయని ఆశించినట్లు సీపీ చెప్పారు. ఈ సందర్భంగా సీపీ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనం కోసం ప్రభుత్వం ఒకరోజు సెలవు ఇస్తోందని.. కానీ కొందరు శోభాయత్రలను సెలవు రోజు అర్ధరాత్రి, తెల్లవారుజామున నిమజ్జనాలు చేస్తున్నారని తెలిపారు. ఇలా చేయడం వల్ల నిమజ్జనం మరుసటిరోజు సాయంత్రం వరకు జరుగుతోందన్నారు. దీనివల్ల నిమజ్జనం ఆలస్యం అవడంతో పాటు... సామాన్య జనాలకు కూడా ఇబ్బంది అవుతోందన్నారు. వచ్చే ఏడాది నుంచి అయినా ఈ పద్ధతి మానుకోవాలని కోరారు. 11వ రోజే నిమజ్జనం పూర్తి చేసేలా తరలిరావాలని కోరుతున్నట్లు సీవీ ఆనంద్ పేర్కొన్నారు. లక్ష విగ్రహాలు హుసేన్ సాగర్ లో నిమజ్జనం అయ్యాయి అని అంచనా వేస్తున్నామన్నారు. బందోబస్తు పరంగా పూర్తి స్థాయిలో ఉందని.. ట్రాఫిక్ విడుదల చేస్తున్నామని చెప్పారు. గత ఏడాది కన్నా ముందే ట్రాఫిక్ క్లియరెన్స్ ఇచ్చామని.. దాదాపుగా అన్ని ఫ్లై ఓవర్‌లు వదిలేశామన్నారు. ప్రణాళిక ప్రకారం ఖైరతాబాద్ గణపతి ఉదయం 6:30 గంటలకు మొదలయి మధ్యాహ్నం 1:30 గంటలకు నిమజ్జనం పూర్తి అయ్యిందని.. ఇందుకు సహకరించిన ఉత్సవ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. తమ టీం లా అండ్ ఆర్డర్ అధికారులు చాలా బాగా కృషి చేశారన్నారు. సౌత్ వెస్ట్‌లో కొన్ని మండపాల నిర్వాహకులు ఇంకా ముందుకు రాలేదని... వారు అర్థం చేసుకోవాలన్నారు. నిన్న సెలవు ప్రకటించి నిమజ్జనం చేసుకున్నామని.. కానీ కొందరు ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. పోలీసులకు, జీహెచ్ఎంసీ అధికారులకు సహకరించాలని కోరారు. హుస్సేన్ సాగర్‌లో 5500 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయని.. ఇవన్నీ రికార్డులో ఉన్నాయన్నారు. ఇతర ప్రాంతాల నుంచి కూడా వచ్చాయని తెలిపారు. అవి దాదాపుగా 15 వేల వరకు ఉంటాయన్నారు. 15-20 అడుగుల విగ్రహాలు కొన్ని పలు ప్రాంతాల్లో ఆగిపోయాయన్నారు. అబిడ్స్‌లో అలాగే కొన్ని ప్రాంతాల్లో టస్కర్‌లు, వాహనాల కండిషన్ బాగోలేక ఆగిపోయాయని తెలిపారు. లేకపోతే ఇంకా త్వరగా నిమజ్జనం పూర్తి అయ్యేవన్నారు. తమ లా అండ్ ఆర్డర్... మిగితా పోలీసు అధికారులు, జీహెచ్ఎంసీ, మిగితా అన్ని విభాగాల అధికారులు అందరూ 40 గంటలకు పైగా పని చేస్తున్నారని తెలిపారు. వారందరికీ అభినందనలు తెలియజేశారు. చిక్కడపల్లి, ఈస్ట్ జోన్‌లో కొన్ని సమస్యలు వచ్చాయని.. తాగి గొడవలయ్యాయని తెలిపారు. మొత్తం 10 రోజుల్లో హుస్సేన్ సాగర్ లేక్‌లో లక్ష విగ్రహాలు నిమజ్జనం అయ్యాయయని చెప్పారు.

# జానీమాస్టర్‌పై ఫోక్సో కేసు నమోదు

## పరారీలో ఉన్న డ్యాన్స్ మాస్టర్
## బృందాలుగా గాలిస్తున్న పోలీసులు
## జానీది లవ్ జిహాదీ కేసన్న బిజెపి మహిళామోర్చా

హైదరాబాద్,సెప్టెంబర్18:

జానీ మాస్టర్ పై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదైంది. ఇప్పటికే బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకటనను పోలీసులు రికార్డ్ చేసినట్లుగా తెలుస్తోంది. మైనర్‌గా ఉన్న సమయంలోనే జానీ ముంబై హోటల్‌లో తనపై అత్యాచారం చేసినట్లుగా బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు జానీ కేసులో ఎఫ్ఐఆర్‌లో పోక్సో చట్టాన్ని నమోదు చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న జానీని పట్టుకునేందుకు పోలీసులు కొన్ని బృందాలుగా విడిపోయి గాలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషాపై అత్యాచారం కేసు నమోదైంది. మహిళపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఫిర్యాదు అందడంతో రాయదుర్గం స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సెక్షన్ 376తో పాటు క్రిమినల్ బెదిరింపు (506), గాయపరచడం(323) క్లాజ్ (2) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. లైంగికంగా వేధిస్తున్నారంటూ ఓ జూనియర్ డ్యాన్సర్ ఫిర్యాదు చేసింది. అత్యాచారంతో పాటు బెదిరించి కొట్టాడంటూ బాధితురాలు ఫిర్యాదులో ఆరోపించింది.



ఫిర్యాదు చేసిన యువతి వయసు 21 సంవత్సరాలు అని తెలిసింది. గత కొంతకాలంగా తనపై జానీ మాస్టర్ లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని పేర్కొంది. ఘటన నార్సింగి పరిధిలో జరగడంతో కేసుని అక్కడికి బదిలీ చేశారు. ఔట్ డోర్ షూటింగులలో తనపై అత్యాచారం చేశాడని యువతి పేర్కొంది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కి కేసును ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇప్పుడీ కేసు అనేక మలుపులు తిరుగుతోంది. దీనిపై టాలీవుడ్‌లో రకరకాలుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు జానీ మాస్టర్ కేసుపై 'బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి లవ్ జిహాద్' ఆరోపణలు చేశారు. ముస్లిం యువకులు హిందూ అమ్మాయిలను ప్లాన్ ప్రకారం ట్రాప్ చేస్తున్నారు. మతం మార్చుకుని పెళ్ళి చేసుకోవాలని జానీ బాధితురాలని వేధించాడు. బాధితురాలు మైనర్‌గా ఉన్నప్పటి నుంచే జానీ వేధిస్తున్నాడని ఫిర్యాదులో తెలిపింది. బాధిత అమ్మాయికి న్యాయం జరిగేవరకు బీజేపీ అండగా ఉంటుందని బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి వెల్లడించారు.

# పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి

ఈక్విటీలో 14 శాతం, కార్పొరేట్ డెట్‌లో 9.1 శాతం, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8 శాతం చొప్పున ప్రతిఫలం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌పీఎస్ ఖాతాకు వాత్సల్య అదనం. చిన్నారుల పేరు మీద ఎవరైనా ఖాతా తెరిస్తే వారికి 18 ఏళ్లు వచ్చాక సాధారణ ఖాతాగా మారుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించాయి. పథకం ప్రారంభం సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ కొందరు చిన్నారుల పేరు మీద వాత్సల్య ఖాతాలను ప్రారంభించింది. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వాత్సల్య స్కీమ్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేపడతామని ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు మద్దిరాల ఈ సందర్భంగా తెలిపారు.

# జమిలి ఎన్నికలకు కేంద్రకేబినేట్ ఓకే

గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే కోవింద్ కమిటీని వేసి నివేదకి రూపొందించారు. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. అంతా సానుకూలంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇకపోతే జమిలితో తరచూ ఎన్నికల నివారణతో పాటు, దేశంపై అధిక ఖర్చుల భారం తప్పనుంది.

# రాహుల్‌కు ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలి

మహబూబాబాద్,సెప్టెంబర్18: రాహుల్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక బిజెపి, బిఆర్ఎస్ అవాకులు చవాకులు పేలుతున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కాబోయే ప్రధాని అభ్యర్థిపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. జిల్లాలో మంత్రి సీతక్క పర్యటించారు. కొత్తగూడ, గంగారం మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఏజన్సీ ప్రాంతం కావడంతో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీ.. బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే అన్నారు. బీజేపీ రాహుల్ గాంధీని... బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశామయన్నారు. గంగారం, కొత్తగూడ మండలంలో నిరుపేదలు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటించారు. హర్యానాలో బీజేపీ ఎమ్మెల్యేలు రాహుల్ గాంధీనీ చంపుతామని బెదిరిస్తూ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని.. వెంటనే వారిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఇందిరాగాంధీ కుంటుంబం పై బీజేపీ కుట్ర చేస్తుందంటూ.. వెంటనే ప్రధాని మోదీ రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై బీజేపీ కుట్రలును తిప్పికొడతామని.. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణను బీఆర్ఎస్ అడ్డుకోవాలని చూసిందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భాష దారుణంగా ఉందని .. హుజూరాబాద్ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే రోడ్డు ఎక్కాడని విమర్శించారు. బీజేపీ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భాష.. వారి ప్రవర్తనను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు.

# డీఎస్పీగా నిఖత్ జరీన్



హైదరాబాద్,సెప్టెంబర్18(అక్షరం న్యూస్):

భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్‌కు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం లభించింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ చేతుల మీదుగా నిఖత్ జరీన్ డీఎస్పీగా నియామక పత్రం అందుకున్నారు. నిఖత్ జరీన్‌కు మూడేళ్ల పాటు ప్రొబెషనరీ ట్రైనింగ్ ఉంటుంది. కాగా, గత నెల 1న జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమెను గ్రూప్ వన్ స్థాయి అధికారిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. సెక్షన్ 4లోని తెలంగాణ రెగ్యులేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్స్‌కు సవరణ చేసి స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం హోంశాఖను ఆదేశించింది.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

సందర్భంగా 'మీ ప్రతి ఓటు ఇండియా బ్లాక్‌కు వేస్తే.. అది మీ హక్కులను పునరుద్ధరిస్తుంది. ఉపాధి అవకాశాల్ని కల్పిస్తుంది. మహిళలను బలపరుస్తుంది. స్త్రీలను చీకటి యుగం నుండి బయటకు తెస్తుంది. జమ్మూకాశ్మీర్‌ని మళ్లీ సుసంపన్నం చేస్తుంది. అందుకే ఈరోజు ఇళ్లనుంచి బయటకు వచ్చి మీ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోండి. 'ఇండియా'కు ఓటు వేయండి' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మ్మూకాశ్మీర్‌లో 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1వ తేదీన ఇక్కడ పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, సిపిఐ(ఎం), పాంథరిన్ పార్టీ కలిసి పోటీ చేస్తున్నాయి. ఇక పిడిపి, బిజెపి, ఇతర పార్టీలు ఎన్నికల్లో తలపడనున్నాయి.

# ప్రభుత్వ ఆస్పత్రులపై బురదజల్లడం మానుకోండి

హైదరాబాద్,సెప్టెంబర్18(అక్షరం న్యూస్):

:ప్రభుత్వ దవాఖాన్లను నాశనం చేసే కుట్రలను మానుకోవాలని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. గాంధీ ఆసుపత్రిపై బురద చల్లి.. అక్కడికి వైద్యం కోసం వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడం బాధాకరమని మండిపడ్డారు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖానాలను పదేళ్లపాటు నాశనం చేసిన భారాస... ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే తరహాలో కుట్రలు చేయడం సిగ్గుచేటు అన్నారు. భారాస ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిన పెడుతున్నామని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భారాస కుట్రలను నమ్మి భయపడవద్దని... ధైర్యంగా ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గాంధీ ఆసుపత్రిని నాశనం చేసి పేద రోగులు రాకుండా చేసి కార్పొరేట్ ఆసుపత్రులకు లబ్ధి చేకూర్చాలని కేటీఆర్ కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హితవు పలికారు.

# మున్నేరు, బుడమేరు రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి !






వరదల వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు ఎంతగానో నష్టపోయాయి. ప్రజలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. ఇప్పటికీ వారంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. బిక్కుబిక్కుమంటూ గడుపుతురు. సర్వస్వం కోల్పోవడం తో దానిని పూడ్చుకోవడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు. ఉన్న సర్టిఫికెట్లు, నగదు సహా అన్ని సామాన్లు అటు మున్నేరు, ఇటు బుడమేరులో కొట్టుకు పోయాయి. తిండిగింజలు సైతం లేకుండా వరదల కారణంగా కొత్త జీవితం ప్రారంభించారు. కొత్త జీవితాన్ని ప్రారంభించిన వీరికి ప్రభుత్వాలు అండగా నిలవాలి. స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సాహం అందించాలి. తాజాగా ఎపిలో ప్రభుత్వం ప్రకటించిన సాయం ఏ మూలకు సరిపోదు. ఇల్లు కొట్టుకు పోయిన వారికి ఇల్లు వెంటనే నిర్మించి ఇవ్వాలి. వస్తువులు కొనుక్కునేందుకు ఎంతోకొంత ధనసాయం అవసరం. అలాగే ఓ ఆరు నెలల పాటు జీవనం గడపాలన్నా వారికి ప్రత్యేక పెన్షన్ లాగా ఇంటికి ఓ 25 వేలు ఇస్తే తప్ప బతకలేరు. దీనిపై ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. అలాగే భవిష్యత్‌లో మళ్లీ మున్నేరు, బుడమేరు పొంగవని చెప్పలేం. వాటిని అడ్డుకునేలా కొత్త ప్రణాళికలు ఉండాలి. గతంలో చేపట్టిన ప్రణాళికలను ముందుకు వేసుకుని, కొత్త ప్రణాళికలతో వరద ముంపు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి. గతనెలలో వాయుగుండం ప్రభావంతో కురిసిన కుండపోత వర్షాలకు విజయవాడ,ఖమ్మం నగరాలు అతలాకుతలం అయ్యాయి. ఎపిలోని ఎన్టీఆర్, కృష్ణ, గుంటూరు, బాపట్ల, ఏలూరు జిల్లాలను వరదలు ముంచెత్తాయి. కృష్ణా నదికి ఎన్నడూ లేనంతగా 11.43 లక్షల క్యూసెక్కుల వరద రాగా, అదే సమయంలో బుడమేరకు 43 వేల క్యూసెక్కుల వరద వచ్చింది. బుడమేరు డైవర్షన్ ఛానల్‌కు మూడు చోట్ల గండ్లు పడడంతో విజయవాడ నగరంలో 31 వార్డులు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. విజయవాడ పరిసర గ్రామాలు, కృష్ణా నది కట్ట లోపల గ్రామాలు ముంపుకు గురయ్యాయి. ప్రభుత్వ లెక్క ప్రకారం ఏడు లక్షల మంది వరద ప్రభావానికి గురయ్యారని, ఎన్టీఆర్, కృష్ణ, గుంటూరు, బాపట్ల, ఏలూరు జిల్లాలలో 5.67 లక్షల ఎకరాల పంటలు నీట మునిగాయని పేర్కొంది. ఓరకంగా చెప్పాలంటే బుడమేరుపై పాలకుల నిర్లక్ష్యం ఈనాటిది కాదు. వరద ప్రమాద నివారణకు బుడమేరుపై చర్యలు అవసరమని ఎప్పుడో చెప్పారు. ప్రభుత్వం ఆ సూచనల అమలు చేయకపోవడంతో ఇప్పుడీ పరిస్థితి ఏర్పడింది. 1977-78 కాలంలో తిరిగి తీవ్రమైన వరదలు వచ్చాయి. వరదలు నివారణకు ప్రణాళిక రూపొందించినా అదీ అమలుకు నోచుకోలేదు. 1986లో శ్రీరామకృష్ణయ్య కమిటీని నియమించారు. ఆ చర్యలను తీసుకోని పక్షంలో విజయవాడ నగరానికి వచ్చే ముంపు గురించి హెచ్చరించారు. ఆ కమిటీ సూచనలు అమలుకు పూనుకోలేదు. ఇలా ఎప్పటికప్పుడు నిర్లక్ష్యం చేస్తూ వచ్చిన ఫలితమే ఈ దుస్థితి అని గుర్తించాలి. ముంపు నివారణకు ప్రధానమైన రాయనపాడు నుండి రామవరప్పాడు వరకు స్ట్రైట్ కట్ నిర్మాణంగాని, బుడమేరు నుండి కృష్ణా నదికి మరొక డైవర్షన్ ఛానల్ నిర్మాణం గానీ, విజయవాడ నగరంలో కట్టల అభివృద్ధి చర్యలుగాని చేపట్టలేదు. వెలగలేరు ఎగువ ప్రాంతాల్లో రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టలేదు. బ్రహ్మయలింగం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసే పనులు చేపట్టినప్పటికి మధ్యలోనే నిలిపివేశారు. పైగా విజయవాడ నగరంలో బుడమేరుకు కట్టల లోపల అపార్ట్‌మెంట్లు, కాలనీలు ఏర్పాటు అయ్యాయి. వరద కట్టలు శిథిలావస్థకు చేరుకున్నాయి. విజయవాడలో విస్తరించిన పేదల కాలనీలన్నీ బుడమేరు పరివాహక ప్రాంతంలోనే సాగాయి. అనంతరం కష్ణ డెల్టా ఆధునీకరణ పనులు చేపట్టినా ప్రధాన ముంపు నివారణ పనులు జోలికి వెళ్లలేదు. ఇవన్నీ వెరసి మొన్నటి బుడమేరు ఉప్పొంగడానికి కారణమయ్యాయి. ఇదంతా ఎందుకంటే పాత చరిత్రను పనులను పరిశీలించి భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి

దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఖమమం మున్నేరు విషయంలోనూ ఇదే జరిగింది. నదీపరివాహక ప్రాంతాలను ఆక్రమించి కాలనీలు కట్టారు. కాల్వలను మూసేసారు. అదే పెద్ద శాపంగా మారింది. ఎప్పటి కప్పుడు వరదలపై నిపుణుల కమిటీలు ఇచ్చిన సూచనలు అమలులో నిర్లక్ష్యం కారణంగా ఇంతటి దుష్ఫలితాలు ఏర్పడ్డాయి.వరదలు వచ్చినప్పుడు మట్టి ఇసుకతో కూడి వస్తుంది. తరచూ వరదలకు డ్రెయిన్లు, కాలువలు, ఎగువ ప్రాంతంలో ఉన్న చెరువులు పూడికలు వేస్తున్నాయి. ఎప్పటికప్పుడు పూడిక తీస్తూ ఉండాలి. ఈనాడు ఉన్న పరిస్థితులలో బుడమేరు కొల్లేరు ముంపు నివారణకు అవసరమైన చర్యల కోసం నిపుణులతో కమిటీ వేసి తీసుకోవలసిన చర్యలను సమగ్రంగా రూపొందించాల్సి ఉంది. ప్రభుత్వం రాజకీయ పార్టీలు, అన్ని రైతు సంఘాలతో సమావేశం జరిపి అభిప్రాయాలు తీసుకోవలసి ఉంది. ఇవన్నీ పక్కాగా చేస్తేనే ఇకముందు మున్నేరు కావచ్చు..బుడమేరు కావచ్చు ఇబ్బంది కలగకుండా చూసుకోవచ్చు.

పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ వల్ల చెరువులను కాలువలను మింగేస్తున్నాం. తరవాత అవి మనలను మింగేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా తరహాలో చర్యలకు ఉపక్రమించాలి. చెరువులను, శిఖాలను ఆక్రమించిన వారి అంతు చూడాలి. ఎంతటి వారైనా ఆక్రమణల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇదొక ఎత్తయితే తాత్కాలికంగా బాధితులను ఆదుకోవాలి. కాలువల సంరక్షణలో అవసరమైతే ఇప్పుడున్న ప్రాంతాలను తరలించాలి. శాశ్వతంగా భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది.

# మరోమారు కోవిడ్ పంజా

### కొత్త వేరియంట్ గుర్తింపు



న్యూఢిల్లీ,సెప్టెంబర్18: కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఎంతగా కలవర పెట్టిందో అందరికి తెలిసిందే. ఆ తరవాత ఇప్పుడు మంకీపాక్స్ కూడా కలవర పెడుతోంది. ఈ క్రమంలో కోవడి కొత్త వేరియంట్ మళ్లీ విజృంభిస్తోందన్న వార్త భయపెడుతోంది. కొవిడ్-19కు సంబంధించిన కొత్త వేరియంట్ ఎక్స్ఈసీ రూపంలో ఇప్పటికే యూరప్‌లో అంటు వ్యాధిలా విస్తరిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో ఈ ఎక్స్ఈసీ వేరియంట్‌ను తొలి సారి యూరప్‌లో గుర్తించారని తెలిపారు. అనంతరం ఈ వేరియంట్ యూకే, యూఎస్, డెన్మార్క్‌తోపాటు ఇతర దేశాలకు సైతం విస్తరించిందని పేర్కొన్నారు. ఇది రెండు ఒమిక్రాన్ సబ్ వేరియంట్స్ నుంచి ఎక్స్ఈసీ హైబ్రిడ్ రకంగా అవిర్భవించిందని వివరించారు. శీతాకాలంలో ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో దీనిని ఎదుర్కొనేందుకు వ్యాక్సిన్ లేదా బూస్టర్ డోస్ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచించారు. తద్వారా ఆసుపత్రిలో చేరడం కానీ, అనారోగ్యం బారిన పడడం కాని ఉండదని చెప్పారు. ఇప్పటికే 27 దేశాల నుంచి 500 శాంపిల్స్ సేకరించగా.. ఆ నమూనాల్లో ఎక్స్ఈసీ వేరియంట్ గుర్తించినట్లు వెల్లడించారు. డెన్మార్క్, జర్మనీ, యూకే, నెదర్లాండ్స్‌లలో ఈ ఎక్స్ఈసీ బలంగా పెరుగుతుందని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. జ్వరం, గొంతు మంట, దగ్గు, వాసన తెలియక పోవడం, ఆకలి లేకపోవడం, ఒంటి నొప్పులు ద్వారా కొత్త రకం కోవిడ్ ఎక్స్ఈసీ లక్షణాలను గుర్తించ వచ్చన్నారు. పరిశ్రుభతను పాటించడంతోపాటు స్వచ్ఛమైన గాలిని పీల్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజస్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన (సీడీసీ) ఈ సందర్భంగా సూచించింది.

# మంత్రులు విధిగా గాంధీభవన్ రావాల్సిందే

### షెడ్యూలు ఖరారు చేస్తున్న పిసిసి చీఫ్



హైదరాబాద్,సెప్టెంబర్18: రాష్ట్ర మంత్రులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రులు ప్రతి వారంలో రెండుసార్లు గాంధీ భవన్ రావాలని ఆయన సూచించారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్క మంత్రి.. గాంధీ భవన్‌కు రావాలని మహేష్ సూచించారు. వచ్చే శుక్రవారం నుంచి గాంధీ భవన్‌కు మంత్రుల రాక ప్రారంభంకానున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్ ముందు పెద్ద సవాలే ఉంది. త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తాము ప్రజా పాలనను అందిస్తున్నామని.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. మరోవైపు కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు దుమ్మెత్తిపోస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం మహేష్ ముందున్న అతిపెద్ద సవాల్‌గా చెప్పుకోవచ్చు. ఇకపోతే పార్టీలో సీనియర్ నేత మహేష్ కుమార్‌కు టీపీసీసీ చీఫ్ పదవి వరించింది. మహేష్‌కు నాలుగు దశాబ్దాలుగా పైగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉంది. ఎలాంటి పదవులు ఆశించని వ్యక్తి ఆయన. అందరినీ కలుపుకుంటూ పోతూ అధిష్టానం తనకు అప్పగించిన పనులను చేసుకుంటూ వెళ్తుంటారు. టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్‌ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉండటం.. ఈ మధ్య కాలంలో బీసీ నినాదం ఎక్కువ వినిపిస్తుండటంతో.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్‌కు పీసీసీ పదవి దక్కింది.

# సిఎంగా నిర్ణయాలు తీసుకనే అధికారం మృగ్యం

### రాజీనామా చేయక తప్పని స్థితిలో కేజ్రీవాల్
### కొత్త ఎత్తుగడతో ప్రజల్లో ఇమేజ్ కోసం రాజీనామా




న్యూఢిల్లీ,సెప్టెంబర్18: అన్నాహజారేను అడ్డం పెట్టుకుని అవినీతి వ్యతిరేక పోరాటంతో ఉద్భవించిన ఆప్ ఇప్పుడు అవినీత పంకంలో కూరుకు పోయింది. నేతలు జైలుకు వెళ్లారు. కేజ్రీవాల్ సైతం జైలుకు వెళ్లి ఆరు నెలల తరవాత విడుదలయ్యారు. ఇప్పుడు సిఎం పదవికి రాజీనామా చేయడంలో ఎత్తుగడ ఉంది. పరువు కాపాడుకోవడం, ప్రజల్లో సానుభూతి సంపాదించడం కోసం ఇప్పుడు కొత్త జీవితం ప్రారంభించాలి. సుప్రీం తీర్పు మేరకు ముఖ్యమంత్రిగా ఉన్నా సంతకాలు పెట్టడానికి లేదు. అధికారులతో సమీక్షించడానికి లేదు. ఓ రకంగా చెప్పాలంటే సిఎంగా అధికారం చెలయించే వీలులేదు. కండిషన్ బెయిల్ మీద ఉన్నందున ఆ మేరకే నడుచుకోవాలి. అందుకే రాజీనామా చేసి పరపతి సంపాదించాలన్న ఎత్తగతోనే రాజీనామా చయక తప్పని పరిస్థితి. ఈ క్రమంలోనే ఆప్ అధినేత కేజీవ్రాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా రాజీనామా చేసి, సహచర మంత్రి ఆతిషిని ఆ పీఠంపై తాత్కాలికంగా కూర్చోబెట్టడం వెనక తెలివైన ఎత్తుగడ ఉందని గుర్తించాలి. మద్యం పాలసీ వ్యవహారంలో ఈడీ, సీబీఐ కేసుల నేపథ్యంలో ఆరు మాసాలు జైల్లో ఉన్నారు. సుప్రీం కోర్టు బెయిల్‌పై బయటకు వచ్చారు. కేసు నమోదు అయినప్పుడు గానీ, జైలులో ఉన్నప్పుడుగానీ ముఖ్యమంత్రి పీఠం వదులుకొని, ప్రజాభిమానం పొందేవరకు ఇటు చూడనని అనలేదు. బెయిల్ వచ్చాక మాత్రమే ఆ అగ్నిపరీక్షకు సిద్ధమయ్యారు. ఇప్పుడు ఆయన ముందున్న ఆప్షన్లలో ఇదే మెరుగు. ఎందుకంటే ముఖ్యమంత్రిగా కొనసాగినా సుప్రీం ఆదేశాలు ఆయన అధికారాలకు కత్తెర వేశాయి. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లరాదని, ÷ళ్లు కదపరాదని సవాలక్ష ఆంక్షలు. ఒకవైపు లెఫ్టినెంట్ గవర్నర్, రెండో వైపు ఆంక్షల పరిధుల్లో ఆయన చేయగలిగేది తక్కువ. వచ్చే ఎన్నికల్లో చెప్పుకోగలిగేది తక్కువ. పోనీ అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు వెళ్దామంటే అది ఆయన చేతుల్లో లేదు. రద్దు మాత్రం చెయ్యగలడు గానీ ఎన్నికలకు

అనుకున్న టైమ్‌లో వెళ్లగలగడం లెఫ్టినెంట్ గవర్నర్ ఇష్టం మీద ఉంటుంది. ఆపై ఎన్నికల కమిషన్ ఇష్టంలో ఉంటుంది. కాబట్టి రాజీనామా చేసి తన భవిష్యత్తును ప్రజల చేతిలో పెట్టారు. కాబట్టి ఆయన్ని అన్యాయం గా బలిపశువు చేశారన్న ఉద్వేగం, ఆయన పదవీ త్యాగం ఎన్నికల వరకూ కొనసాగే వీలుంటుంది. ఈ లోగా ఢిల్లీ ప్రభుత్వ వైఫల్యాలు ఆయన ఖాతాలో పడవు. అదో లాభం. మళ్ళీ ఎన్నికల వేళకి ఆప్ కి మెజారిటీ వచ్చినట్లయితే మళ్లీ చక్రం తిప్పవచ్చు.ఇవన్నీ ఆలోచించేల రాజీనామా చేశారు. ఇకపోతే వారం రోజుల్లోనే తన అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నట్లు ఆప్ వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీంతోపాటు అన్ని ప్రభుత్వ సౌకర్యాలను కూడా వదులుకుంటారని తెలిపాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజీవ్రాల్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. మంగళవారం సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వదులుకోవాలని కేజీ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికార నివాసాన్ని వీడిన తర్వాత కేజీ, ఆయన కుటుంబం ఢిల్లీలోనే ఉంటారని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. కేజీవ్రాల్ ఢిల్లీ ప్రజలతోనే ఉంటారని.. వారు ఉండేందుకు తగిన వసతి కోసం అన్వేషణ జరుగుతోందని చెప్పారు. 'అరవింద్ కేజీవ్రాల్ వారం రోజుల్లో తన అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తారు. మేము కేజీ భద్రత గురించి ఆందోళన చెందుతున్నాము. ఇప్పుడు ఉన్న ఇల్లు ఆయన భద్రతకు చాలా ముఖ్యమైనది. కానీ ఆయన దాన్ని ఖాళీ చేయాలని నిర్ణయించుకున్నారు' అని సంజయ్ సింగ్ అన్నారు. అరవింద్ కేజీవ్రాల్ అవినీతి పరుడని బీజేపీ ఆరోపిస్తోంది. ఆయన నిజాయితీని ప్రశ్నిస్తూ గత రెండేళ్లుగా కేజీ పరువు తీసేందుకు ప్రయత్నిస్తోంది. మద్యం కేసులో బెయిల్ రావడం దాదాపు అసాధ్యం అనుకున్న సమయంలో.. కేజీక్రి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది' అని సంజయ్ సింగ్ పేర్కొన్నారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన పలువురు ప్రముఖులు

### సిఎంకు పలువురు విరాళాల చెక్కుల అందచేత



హైదరాబాద్,సెప్టెంబర్18:సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టిల్మన్ గ్లోబల్ హోల్డింగ్స్ చైర్మన్ అండ్ సీఈఓ సంజీవ్ అహుజా కలిసారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు,ఈవీ ,సెమికండక్టర్ విభాగాల్లో పెట్టుబడులకు ఆసక్తి వెలిబుచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ జి.రామేశ్వర్ రావు కలిసారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెనార్స్ ఆఫ్ ఇండియా అలీప్ ముఖ్యమంత్రి సహాయ నిధికి 5 లక్షల రూపాయల విరాళం అందించింది. అలీప్ అధ్యక్షురాలు కన్నెగంటి రమాదేవి, ఉపాధ్యక్షురాలు అడుసుమిల్లి దుర్గా భవాని , సంయుక్త కార్యదర్శి పల్లవి జోషి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి ఆ మేరకు చెక్కును అందించారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి 2.5 కోట్ల చెక్కు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు సింధూర శరణి,ఈడీ పునీత్ అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 50 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ వై.శోభ అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి రూపాయల చెక్కు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వైఎస్ చక్రవర్తి అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మోల్డెక్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ అందజేసారు.

ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.20 లక్షలు విరాళం టెక్నో పెయింట్స్ అందజేసింది...జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్ అందజేసిన టెక్నో పెయింట్స్ డైరెక్టర్స్ ఆకునూరి శ్రీనివాస్ రెడ్డి, సీవీఎల్ఎన్ మూర్తి, అనిల్ కొండోత్ కలిశారు.



# నల్లగొండ బిఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి


### అనుమతి లేకుండా నిర్మించడంపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్,సెప్టెంబర్18: అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయాలని తెలంగాణ హైకోర్టు అధికారులను ఆదేశించింది. నల్గొండలోని ఆఫీస్‌ను పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలని స్పష్టం చేసింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ ఆఫీస్‌ను రెగ్యులరైజ్ చేసేలా అధికారులను ఆదేశించాలన్న పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అనుమతి తీసుకోకుండా ఆఫీస్ కట్టి... ఇప్పుడు రెగ్యులరైజ్ చేయాలని అడగడం ఏంటని ప్రశ్నించింది. అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన ఆఫీస్‌ను 15 రోజుల్లో కూల్చేయాలని స్పష్టం చేసింది. దీంతోపాటు దానికి అయ్యే ఖర్చును నష్టపరిహారం రూపంలో లక్షరూపాయలను బీఆర్ఎస్ పార్టీ చెల్లించాలని తేల్చి చెప్పింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లోగా కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. పార్టీ కార్యాలయాన్ని రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పార్టీ కార్యాలయం కట్టిన తర్వాత ఏ రకంగా అనుమతిస్తారని హైకోర్టు ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సూటిగా ప్రశ్నించింది. కట్టకముందు అనుమతి తీసుకోవాలి కానీ కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని హైకోర్టు పిటిషనర్‌ను అడిగింది. 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేతకు గత నెల తాత్కాలికంగా బ్రేక్‌పడింది. ఆగస్టు 11లోగా పార్టీ ఆఫీస్ కూల్చివేయాలని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు డెడ్‌లైన్ పెట్టిన సంగతి తెలిసిందే. అయితే నెల రోజులు అవుతున్నా పార్టీ ఆఫీస్ కూల్చివేతపై అధికారుల నుంచి ఎలాంటి కదలిక లేదు. పార్టీ ఆఫీస్?ను టచ్?చేస్తే అంతుచూస్తామని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్?రెడ్డి సైతం హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పార్టీ ఆఫీస్ వివాదం పెద్ద రాజకీయ దుమారం రేపింది.పార్టీ బిల్డింగ్‌కు మున్సిపల్‌పర్మిషన్ లేదని, దాన్ని కూల్చేయాలని డీటీసీపీ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అధికారులు కూడా టెన్షన్ పడ్డారు. చివరకు బీఆర్ఎస్ నాయకత్వం హైకోర్టును ఆశ్రయించింది. రెగ్యులరైజేషన్ పర్మిషన్ లేనందున దీనికి ప్రత్యామ్నాయం మార్గం చూపాలని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిందని మున్సిపల్ కమిషనర్ ముసాక్ అహ్మద్ అప్పట్లో?తెలిపారు. దీంతో అప్పటికి పార్టీ ఆఫీస్ కూల్చివేత ఆగిపోయింది.




# జమిలి ఎన్నికలకు మేం వ్యతిరేకం

### ఎంఐఎం నేత అసదుద్దీన్ ప్రకటన



హైదరాబాద్,సెప్టెంబర్18: జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను మంత్రి వర్గం ఆమోదించిన నేపథ్యంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించారు. ఈ విధానం ఇది ఫెడరలిజాన్ని నాశనం చేస్తుందని ఆరోపించారు.రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణంలో భాగమైన ప్రజాస్వామ్యాన్ని ఇది రాజీ చేస్తుందని విమర్శించారు. ప్రధాని మోదీ, అమిత్ షాకు తప్ప.. ఎవరికీ బహుళ ఎన్నికలు సమస్య కాదని పేర్కొన్నారు. ఈ అంశంపై మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికలపై కేంద్ర మంత్రివర్గం ఆమోదం నేపథ్యంలో మనకు ఏకకాల ఎన్నికలు అవసరం కాదని తేల్చిచెప్పారు. తరచుగా ఆవర్తన ఎన్నికలు ప్రజాస్వామ్య జవాబుదారీతనాన్ని మెరుగుపరుస్తాయని ఓవైసీ పేర్కొన్నారు

# వరదబాధితులకు అండగా కుమారి ఆంటీ



హైదరాబాద్,సెప్టెంబర్18:కుమారీ ఆంటీ.. ఈపేరు పరిచయమక్కర్లేదు. హైదరాబాద్‌లో రోడ్ సైడ్ ఫుడ్ స్టాల్ పెట్టుకుని బిజినెస్ చేసుకుంటూ సోషల్ మీడియా పుణ్యమా అని ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు. ఆమె కూడా వరదబాధితు సమస్యలు చూసి చలించారు. తనవంతుగా సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం, వరంగల్ సహా చాలా జిల్లాలు చిగురుటాకులా వణికిన విషయం తెలిసిందే. దీంతో భారీగా నష్టం వాటిల్లింది. వందల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. వారిని ఆదుకునేందుకు ప్రముఖులు, కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చారు. అదే సమయంలో కుమారీ ఆంటీ కూడా తన వంతు సాయం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నివాసంలో ఆమె బుధవారం కలిశారు. ఆ సమయంలో ఆమె వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు. అనంతరం వరద బాధితుల సహాయార్థం సీఎంఆర్‌ఎఫ్‌కు రూ.50 వేలను విరాళంగా అందించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమెను అభినందించారు. కుమారీ ఆంటీ సాయంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఢిల్లీకి గులాంగిరి చేయడం కోసమే రాజీవ్ విగ్రహ ఏర్పాటు

**బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /18 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టటం తెలంగాణ తల్లిని అవమానించడమేనని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కకాంతారావు సూచనలతో రేవంత్ ప్రభుత్వం తీరుకు నిరసనగా పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉద్యమనేత, మాజీ సీఎం కేసీఆర్ గత ప్రభుత్వ హయాంలో ఆ ప్రాంతాన్ని తెలంగాణ తల్లి విగ్రహానికి కేటాయించారు. కానీ రాజీవ్ విగ్రహ ఏర్పాటు తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అని అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తెలంగాణలో ఎక్కడ ఏర్పాటు చేసిన తమకు అభ్యంతరం లేదని, మాజీ ప్రధానిగా ఆయన్ని గౌరవిస్తామని, ఢిల్లీ పెద్దల మెప్పు కోసం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం స్థలం రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తు రేవంత్ ఇలాంటి చిల్లర వేషాలు వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజం ఇలాంటి చర్యలను హర్షించదన్నారు. రాబోయే రోజుల్లో అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఖచ్చితంగా ప్రతిష్టించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావుతో పాటు, మాజీ ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, టీ ట్రైబ్స్ మునీర్, బద్రు, ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా రామకోటి, తరాల దాము, శ్రీనివాస్, హేమచంద్రపురం శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబాడు శ్రీను, సంజయ్ నగర్ రసూల్, చిర్రా వెంకన్న, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తుంపిరి ప్రసాద్, అజ్మీర విజయ్, సీతారాంపురం బద్రు, బాలు, కొత్తూరు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ పై వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నిరసనలు

**ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల దిష్టిబొమ్మ దహనం**



కొత్తగూడెం ( ) కాంగ్రెస్ ఎంపీ, లోకసభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ చేసిన వ్యాఖ్యలపై ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు భగ్గుమన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం బస్టాండ్ అమరవీరుల స్తూపం వద్ద యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం ఆందోళన చేపట్టారు. బీజేపీ నేతలు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని తర్వీందర్ సింగ్ మార్వా, రవ్ నీత్ బిట్టు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతు దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బిజెపి ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే తర్వీందర్ సింగ్ మార్వా, కేంద్ర మంత్రి రవ్‌నీత్ బిట్టు చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని, రాహుల్ గాంధీ ఇలాంటివి మానుకోక పోతే రాబోయే కాలంలో మీ అమ్మమ్మకి పట్టిన గతి మీకు కూడా వస్తుంది (రాహుల్ గాంధీ బాజ్ ఆజా నహీ తో ఆనే వాలే టైమ్ మే తేరా భీ వోహీ హాల్ హెూగా జో తేరీ దాదీ కా హాల్ హువా, ఈ వ్యాఖ్యలు నాయకుడిని అవమానించడమే కాక ప్రజాస్వామ్యాన్ని గౌరవం విలువలపై ప్రత్యక్ష దాడి అని, రాహుల్ గాంధీ పై రవ్‌నీత్ బిట్టు బెదిరింపు వ్యాఖ్యలపై పిఎం నరేంద్రమోదీ, హెూంమంత్రి అమిత్ షా స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఆది" జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ శ్రేణులు



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 18 (అక్షరం న్యూస్):**

వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వస్త్ర వ్యాపార సంఘ భవనములో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలలో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఆది శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దీవెనలతో చల్లంగా ఉండాలని మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని మునుముందు అనేక పదవులు పొంది ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, నాగుల సత్యనారాయణ, బొప్ప దేవయ్య, వెంగళ అశోక్, దేవరాజ్, ఆడెపు ప్రభాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు కాముని వనిత, సిరిసిల్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు వెలుముల స్వరూప, ఆడెపు చంద్రకళ, మడుపు శ్రీదేవి, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే

**ఓదెల /పెద్దపల్లి సెప్టెంబర్ 18**

(అక్షరం న్యూస్) పేదవాళ్లు ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం పొందడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఓదెల మండలం, హరిపురం గ్రామానికి చెందిన కె.రాజు కుమార్ అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరగా రాజు కుమార్ కి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిది ద్వారా రూ.2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ) ఎల్ ఓ సి చెక్కును బుధవారం రోజున హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే. చింతకుంట విజయరమణ రావు



# దేశాభివృద్ధికి ఉద్యమాలు నడిపిన వేగుచుక్క

**యువతను పోరాటాల వైపు నడిపించిన మహానుభావుడు**

**సీతారం ఊచూరి సంస్మరణలో వక్తల ఉద్ఘాటన**

తిరుపతి,సెప్టెంబర్18: దేశంలో లౌకికవాదాన్ని బలపరిచేందుకు, దేశ అభివఅద్ధి కోసం ఉద్యమాలు నడిపి, యువతను పోరాటాల వైపు నడిపించిన వ్యక్తి, దేశ రాజకీయాల్లో వేగుచుక్క ఏచూరి అని వక్తలు ఉద్ఘాటించారు. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి అధ్యక్షతన సీతారాం ఏచూరి సంస్మరణ సభ బుధవారం నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు తిరపతి మాజీ ఎమ్మెల్యే, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, స్విమ్స్ మాజీ డైరెక్టర్ జి సుబ్రమణ్యం, సిపిఎం, సిపిఐ, ఆర్పిఐ నాయకులు సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ? ప్రస్తుత దేశ రాజకీయాలలో విలువల కలిగిన నెంబర్ వన్ వ్యక్తి ఏచూరి, నైతిక విలువలు కోసం పాటుపడిన వ్యక్తి అని అన్నారు. ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఆయన దిక్సూచి అన్నారు. మేధోశక్తితో కూడిన రాజకీయ నాయకుల్లో ఆయన ఒకరని కొనియాడారు. ప్రపంచ కమ్యూనిస్టు నాయకులను ప్రభావితం చేసిన వ్యక్తి అని, సంకీర్ణ రాజకీయాలను నడిపేందుకు అందర్నీ ఏకతాటిపైకి నిలిపిన వ్యక్తి సీతారాం ఏచూరి అని తెలిపారు. విద్యార్థి దశ నుంచి ఆయన తనకు తెలుసునని, 1985 నుంచి ప్రత్యక్షంగా ఆయనతోపాటు జాతీయ రాజకీయాల్లో నడిచానని గుర్తు చేశారు. ఆయన మరణంతో కమ్యూనిస్టు శ్రేణులు నిరాశ చెందకుండా ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటం చేసిన వ్యక్తి ఏచూరి అని తెలిపారు. పుస్తకాన్ని చదవటం కాదు అందులోని విషయపరిజ్ఞానాన్ని అవగాహన చేసుకొని ఆచరించడం ముఖ్యమని తెలిపారు. పుస్తక పఠనంలో

కమ్యూనిస్టులది అందవేసిన చేయని, ప్రస్తుత పార్లమెంటు సభ్యులలో 90 శాతం మందికిపైగా కనీసం నాలుగు పుస్తకాలు చదివిన ఘనత కూడా లేదని తెలిపారు. అభ్యుదయ ఉద్యమాలు బలోపేతం కావాలని, అందుకు సీతారాం ఏచూరి ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఒక సిద్ధాంతాన్ని నమ్మి, దేశ రాజకీయాలలో దాని చుట్టూ తిరిగేలా, ఆ సిద్ధాంతాన్ని అందరికీ దగ్గరయ్యేలా చేసిన వ్యక్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉన్న వారందరినీ ఏకతాటిపై తేవడంలో ఆయన నిరంతరం కఅషి చేశారన్నారు. ఆర్ఎస్ఎస్ నాయకులు కూడా ఆయనకు నివాళి అర్పించాల్సిన పరిస్థితి వచ్చిందంటే, ఆయన దేశ రాజకీయాల్లో ఏ మాత్రం ప్రభావం చూపించారో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, స్విమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర కోశాధికారి కేవీ చౌదరి, సీనియర్ జర్నలిస్టు రాఘవ శర్మ, తిరుపతి బాల్యోత్సవం చైర్మన్ టెంకాయల దామోదరం, సిపిఎం, సిపిఐ నాయకులు





టి.సుబ్రమణ్యం, డి.జనార్దన్ కార్యకర్తలు, వామపక్ష నాయకులు శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన బూత్ అధ్యక్షులకు "సన్మానం"

**-సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజ్ గౌడ్**





**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 18 (అక్షరం న్యూస్):**

ఇటీవల జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో సిరిసిల్ల పట్టణం పదవ వార్డు చిన్న బోనాలలో బిజెపి అభ్యర్థి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గెలుపు కొరకు అహర్నిశలు కృషిచేసిన 96,97 బూత్ అధ్యక్షులు దండు బాబు, అంబాటి శంకర్ లకు ఈ రెండు భూతులలో 80 శాతం పైగా బీజేపీ పార్టీకి మెజార్టీ వచ్చినందున కేంద్ర మంత్రి బండి సంజయ్ శాలువాతో సత్కరించారు. మన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టిన కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బూత్ స్థాయి అధ్యక్షులకు మంత్రి సన్మానం చేశారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం మున్సిపల్ పరిధిలోనీ 10వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్ ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి చిన్న బోనాల 96,97 బూత్ లలో 80% పైగా బీజేపీ కి మెజార్టీ రావడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోల్గం నాగరాజు గౌడ్ తో పాటు బీజేవైఎం టౌన్ జనరల్ సెక్రెటరీ బైకని వేణుగోపాల్, బోనాల ఎల్లయ్య యాదవ్, పడిగే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

**కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /18 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**



సత్తుపల్లి కిష్టారం ఓసి ఉద్యోగుల పలు సమస్యలపై ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు ను కలిసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. కిష్టారం ఓసి లో సరియైన మాన్ పవర్ లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని వివిధ డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ ను సర్దుబాటు చేయాలని కోరారు. ఓసి లో కంపెనీ మిషనరీని కొనుగోలు చేయాలని కోరారు. సర్ఫేస్ క్రషర్ హాల్ రోడ్డును మరమ్మత్తులు చేపించాలని కోరారు.ఉద్యోగుల సౌకర్యార్థం క్యాంటీన్ , రెస్ట్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు.ఉద్యోగులకు ప్లేడేలు పెంచాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు పై విషయాలపై సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరగా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , రామారావు ఫిట్ సెక్రటరీ జె. వి. ఆర్. ఓ. సి , నాగేశ్వరరావు , ఫిట్ సెక్రటరీ జె. వి. ఆర్. సిహెచ్పి , మురళి , రమేష్ , గోపి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ కుటుంబ త్యాగాలు వారికేం తెలుసు

**బిజెపి నేతలపై పిసిసి చీఫ్ ఘాటు వ్యాఖ్యలు**

హన్మకొండ,సెప్టెంబర్18: గాంధీ కుటుంబం త్యాగం గురించి గాడ్సే వారసలుకు ఏం తెలుసని బీజేపీ నేతలపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనులు రాహుల్ కుటుంబ సభ్యులని అన్నారు. దేవుళ్ల పేరుతో ఓట్లడిగే బిచ్చగాళ్లు బీజేపీ నేతలని ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా హన్మకొండలో బుధవారం కాంగ్రెస్ నేతలు ఆందోళన చేపట్టారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధర్నా కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు గాడ్సేల్లా, ఉగ్రవాదుల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కులాలు, మతాల పేరుతో బీజేపీ చిచ్చుపెడుతోందని, దేశ భద్రతకు భంగం కలిగేలా మాట్లాడుతున్నారని నిప్పులు చెరిగారు. దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎందుకు చనిపోయారో దేశానికి తెలియదా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబం గురించి.. వాళ్ల త్యాగం గురించి మొత్తం దేశానికి తెలుసని బీజేపీ నేతల వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జానీ బాధితురాలికి అండగా ఉంటాం

**నేరుగా ఫిర్యాదు చేసిందన్న నేరెళ్ల శారద**

హైదరాబాద్,సెప్టెంబర్18: టాలీవుడ్‌లో ప్రకంపనలు రేపుతోన్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ లైంగిక వేధింపుల కేసుపై తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద కీలక వ్యాఖ్యలు చేశారు. జానీ చేతిలో లైంగిక వేధింపులకు గురైన అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్ బుధవారం మహిళా కమిషన్‌ను ఆశ్రయించింది. ఈ మేరకు చైర్ పర్సన్ నేరెళ్ల శారదను కలిసి జానీ మాస్టర్‌పై ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా శారద మీడియాతో మాట్లాడుతూ.. కొరియోగ్రాఫర్ జానీ లైంగికంగా వేధిస్తుండటంతో బాధితురాలు ధైర్యంగా బయటకు వచ్చి తమకు ఫిర్యాదు చేసిందని తెలిపారు. మహిళా కమిషన్ మీద నమ్మకంతో వచ్చానని బాధితురాలు తనకు చెప్పిందని.. జానీ ఇష్యూలో బాధితురాలికి కచ్చితంగా మహిళా కమిషన్ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. బాధితురాలికి పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మహిళాకు మేము అండగా ఉంటామని భరోసా కల్పించారు. సినిమా ఇండస్ట్రీలో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. తాను మహిళా కమిషన్ చైర్ పర్సన్?గా ఛార్జ్ తీసుకొని రెండు నెలలు అవుతుందని.. ప్రీవెన్షన్ ఆఫ్ సెక్స్ వాల్ అరాస్ మెంట్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని వెల్లడించారు. ఆడపిల్లకు పరిమితులు పెట్టడం కరెక్ట్ కాదని అభిప్రాయం వ్యక్తం చేసిన శారద.. నాలుగు గోడల మధ్య మహిళలను బంధించడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మహిళలకు రక్షణ కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని చెప్పారు.

## ఎసిబి వలలో అవినీతి చేప

**లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అధికారి**

కొత్తగూడెం,సెప్టెంబర్18: కొత్తగూడెం జిల్లాలో ఓ అవినీతి చేప ఏసీబీ వలలో చిక్కింది. లంచం తీసుకుంటూ కొత్తగూడెం జిల్లా హార్టికల్చర్ అధికారి ఏసీబీకి పట్టుబడ్డారు. పక్కా సమాచారంతో కొత్తగూడెం కలెక్టరేట్ లో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు హార్టికల్చర్ ఆఫీసర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కొత్తగూడెం కలెక్టరేట్ లో బుధవారం ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఈ సోదాల్లో జిల్లా హార్టికల్చర్ఆఫీసర్ సూర్య నారాయణ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికారు. డ్రిప్ ఇరిగేషన్ పర్మిషన్ కోసం లంచం డిమాండ్ చేసిన సూర్యనారాయణ..బాధితుడి నుంచి రూ.1.14 లక్షలుతీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. హార్టికల్చర్ అధికారి సూర్య నారాయణను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు ఏసీబీ డిఎస్పీ వై.రమేష్.

## వైసీపీకి మరో భారీ షాక్

**పార్టీకి బాలినేని రాజీనామా**

**నేడు పవన్‌తో భేటీ..జనసేనలో చేరేందుకు సిద్ధం**

ఒంగోలు,సెప్టెంబర్18: వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ ముఖ్యనేత బాలినేని శ్రీనివాస రెడ్డి పార్టీని వీడారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అధినేత వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖను మెయిల్ చేశారు. జగన్ విధానాలు నచ్చకే రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఒంగోలులో బాలినేని మీడియాతో మాట్లాడారు. కొన్ని రోజులుగా వైకాపా అధిష్ఠానం వద్ద అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నాను. గురువారం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కలవబోతున్నాను. ఆ పార్టీలో చేరబోతున్నానని బాలినేని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయం నుంచి పార్టీ తీరుపై బాలినేని అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల అధినేత జగన్ మోహన్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఆ భేటీ తర్వాత కూడా అసంతృప్తితో ఉన్నారు. వైసీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నారు. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో బాలినేని శ్రీనివాస రెడ్డి గురువారం సమావేశం కానున్నారు. ఆ భేటీ తర్వాత జనసేన పార్టీలో చేరికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. వైసీపీ అధినేత జగన్‌తో బాలినేని శ్రీనివాస రెడ్డికి సాన్నిహిత్యం ఉంది. వైసీపీ ముఖ్యనేత వైవీ సుబ్బారెడ్డి సోదరిని బాలినేని వివాహం చేసుకున్నారు. దివంగత వైఎస్ఆర్, జగన్ మోహన్ రెడ్డికి బాలినేని బంధువు కూడా అవుతారు. ఒంగోలు అసెంబ్లీ నుంచి బాలినేని 1999, 2004, 2009, 2012లో నాలుగుసార్లు పోటీ చేసి గెలుపొందారు. 2012లో బాలినేని శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి, వైసీపీలో చేరారు. 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి దామచర్ల జనార్ధన రావు చేతిలో ఓడిపోయారు. 2019లో మాత్రం టీడీపీకి అభ్యర్థి జనార్ధన రావును ఓడించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడింది. ఆ వెంటనే బాలినేని శ్రీనివాస రెడ్డికి మంత్రి పదవి దక్కింది. రెండేళ్లు అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా పనిచేశారు. 2023లో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ సమయంలో బాలినేని మంత్రి పదవి పోయింది. అప్పటి నుంచి పార్టీతో అంటిముట్టనట్టుగానే వ్యవహరిస్తు న్నారు. బాహాటంగానే విమర్శలు చేశారు. బాలినేనితో వైసీపీ పెద్దలు పలుమార్లు చర్చలు జరిపారు. అయినప్పటికీ నో యూజ్. చివరికి పార్టీని వీడారు. వాస్తవానికి గత ఎన్నికల సమయంలోనే బాలినేని పార్టీ వీడతారనే ప్రచారం జరిగింది.

# సెప్టెంబర్ 17 విమోచన విలీనం

## కాదు ముమ్మాటికి విద్రోహమే...

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్)**

సెప్టెంబర్ 17 న ప్రభుత్వాలు విమోచన విలీనం అంటూ కార్యకలాపాలు జెండాల ఆవిష్కరణలు చేస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నారని ఇది ముమ్మాటికి విద్రోహమేనని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం తల్లాడ పట్టణంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల స్ఫూర్తితో అమరులను స్మరించుకుంటూ జరిగిన సంస్మరణ సభా కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ భూమి భుక్తి విముక్తి కోసం నిజాం జమీందారులు జాగిర్దారులు దేశముఖ్ లు భూస్వాముల దొరలకు వ్యతిరేకంగా వెట్టిచాకిరికి వ్యతిరేకంగా 1946 నుండి 1951 వరకు సాగినటువంటి తెలంగాణ సాయుధ పోరాటం లో ప్రజలు అణచివేతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి చరిత్రను సృష్టించి పది లక్షల ఎకరాల భూమిని స్వాధీనపరచుకొని 3000 గ్రామాలలో ఎర్రజెండాలు ఎగరవేసి నిజాం నవాబు కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న క్రమంలో నిజం నవాబు నెహ్రూ వల్లభాయ్ పటేల్ తో లోపాయికారిఒప్పందం చేసుకొని తెలంగాణ పై యూనియన్ సైన్యాన్ని పంపించి నిజాం మించిన బీభత్సాన్ని, నియంతృత్వాన్ని అమలు చేసింది. దీంతో అప్పటికే గ్రామాల నుండి హైదరాబాదుకు పారిపోయినభూస్వాములు నిజాం ఏజెంట్లు , జమీందారులు దేశముకులు గ్రామాలకు వచ్చి ప్రజల స్వాధీనంలో గల భూములను వారు స్వాధీనం చేసుకున్నారు. భూముల కోసం సాయిధంగా పోరాడుతున్న ప్రజలను ఊచకోత కోసారు. పిండ రూపంలో ఏర్పడుతున్న కమ్యూనిస్టు పార్టీ ని లేకుండా చేయాలనే కుట్రలో భాగంగా అత్యంత కిరాతకంగా కమ్యూనిస్టు నాయకులపై దాడి చేసి అనేక మందినీ అంతమందించారు. అలా నాలుగువేల మంది పోరాటయోధులను గెరిల్లా ప్రజలను పొట్టన పెట్టుకుంటే అది తెలంగాణకు విమోచన అని బిజెపి కేంద్ర ప్రభుత్వం భావించి విమోచన ఉత్సవాలకు పిలుపునివ్వడం చరిత్రను పూర్తిగా వక్రీకరించడమే. పాలక పార్టీలు నాటి నుండి నేటి వరకు అన్ని వర్గాల ప్రజలను అణిచివేత వేస్తూనే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు .తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో కార్మిక రంగం రైతు వర్గాలు మహిళలు విద్యార్థి యువజనులు కోసం అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడవలసిన అవసరం ఉందని వారన్నారు. సెప్టెంబర్ 17 ను విద్రోహ దినంగా కార్మికులు కర్షకులు వివిధ వర్గాల ప్రజలు పాటించాలని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో




ఐఎఫ్టియు తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు సిహెచ్ రాఘవ, వెంకటేశ్వర్లు, నర్సారావు, శ్రీను, పుల్లారావు, పిచ్చయ్య, నరేష్, సైదా, వెంకటేశ్వర్లు, సాయి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి సేవలను వినియోగించుకోండి

### -మంథని సీడీపీఓ పుష్పలత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:**

అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్ వాడి సేవలను వినియోగించుకోవాలని మంథని ఐసీడీఎస్ సీడీపీఓ పుష్పలత అన్నారు. రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో బుధవారం పోషణ్ మహా కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.ఎఫ్.పీ ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడి ల్-1,2,3 సెంటర్లలో లోప పోషణ పిల్లలను గుర్తించడం జరిగింది. అదేవిధంగా అన్నప్రసన్నం, అక్షరాభ్యాసం, శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి వైద్యధికారి ప్రదీప్ కుమార్,ఐసీడిఎస్ సూపరవైజర్ కొప్పుల.అనిత, జల్లారం డాక్టర్. సల్మా బేగం,ఎంపీహెచ్ఈఓ ఏ.సీతారామయ్య, ఎం.ఎల్.హెచ్.పి రూప, ఏ.ఎన్.ఎం స్వరూప,అంగన్ వాడి టీచర్స్ జి. పద్మ, బి.విజయ,ఈ.చంద్రకళ,అనూష,వసంత, ఆశ వర్కర్లు లక్ష్మీ, రాజేశ్వరి పాల్గొన్నారు,

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ సెప్టెంబర్18 (అక్షరం న్యూస్ )**

అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని పంచాయితీ రాజ్ శాఖ, శిశు, మహిళా, పర్యాటక శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క ) అన్నారు. బుధవారం గంగారం మండలంలోరూ. 40 కోట్ల లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సీతక్క,ఎంపీ బలరాం నాయక్ లకు గ్రామ గ్రామాల్లోని ప్రజలు హారతులు పడుతూ డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు .ఏజెన్సీ ప్రాంతం అవ్వడం తో అడుగడుగునా భారీ పోలీసు బందోబస్తు మధ్య పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...వెనుకబడిన గంగారాం కొత్తగూడా మండలాలలో అభివృద్ధియే లక్ష్యంగా ప్రతి గ్రామానికి రోడ్డు డ్రైనేజీ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. దేశ కోసం పాటుపడిన రాహుల్ గాంధీని చంపుతామని బీజేపీ ఎమ్మెల్యే మాట్లాడటం శోచనీయం అని వాక్యాలు చేసిన ఎమ్మెల్యే పై బీజేపీ చర్యలు తీసుకొవాలని ,రాహుల్ గాంధీకి ప్రధాని మోడీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఫోన్ చేసి చెపితే స్పందిస్తా : మంత్రి సీతక్క నియోజకవర్గ ప్రజలే ప్రాణంగా నియోజవర్గ అభివృద్ధియే లక్ష్యంగా భావించే పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకి ఆ రెండు గ్రామాలపై మరింత మక్కువగా చూస్తున్నారు. కొత్తగూడ, గంగారం మండలాల లోని కర్నగండి, దొరవారి వేంపల్లి గ్రామాలపై మమకారంతో మంత్రి సీతక్క ఆ రెండు గ్రామాలను సందర్శించారు. ములుగు నియోజకవర్గం ఉమ్మడి కొత్తగూడ మండలంలోని ఆ రెండు గ్రామాల నుండి జరిగిన పర్యాయలలో 2019,2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి పోటీ చేసిన సీతక్కకు దాదాపు వంద శాతం ఓట్లను వేశారని కేవలం రెండు గ్రామాల నుండి ఐదు ఓట్లు మాత్రమే ఇతర పార్టీకి వేశారని నా మీద ఇంతటి అభిమానంతో ఓట్లను వేసి గెలిపించిన మీకు రుణపడి ఉంటాను అని మీకు ఏ సమయంలో గుర్తుకు వచ్చిన ఫోన్ చేసి చెపితే స్పందిస్తానని ఆ గ్రామాల ప్రజలకు అన్నారు.అభివృద్ధిలో భాగంగా గెలిచిన కొన్ని రోజుల్లోనే సీసీ రోడ్లు,కమ్యూనిటీ హాల్ మర్రిగూడ క్రాస్ నుండి దొరవారి వేంపల్లి వరకు రోడ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా మధ్యంతరంగా నిలిచిన మెటల్ రోడ్డు పనులను త్వరలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల నారాయణ రెడ్డి,మాజీ జడ్పీటీసీ లు, పులసం పుష్పలత శ్రీనివాస్, ఈసం రమ సురేష్, ఎంపీపీ లు విజయ రూప్ సింగ్ సరోజనజగ్గారావు సర్పంచ్ లు ఐటిడిఎ పంచాయతీరాజ్,ఇరిగేషన్ ఆర్ అండ్ బి సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలకు డ్రోన్ ద్వారా పిచికారి పరిశీలించిన వ్యవసాయ అధికారి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:**



రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో విజయేందర్ రెడ్డి అనే రైతుకు చెందిన 20 ఎకరాలలో డ్రోన్ ద్వారా హెక్సకోనాజోల్ అనే శిలీంద్ర నాశకాన్ని వరి పంటకు పిచికారి చేయడాన్ని మండల వ్యవసాయాధికారి చింద%శ్రీ% శ్రీకాంత్ పరిశీలించారు. డ్రోన్ ద్వారా రెండు లేదా ఎక్కువ మందులు ఒకేసారి పిచికారి చేసేట్టపుడు,అన్ని మందులు ఒకేసారి డ్రోన్ ట్యాంక్ లో వేయకుండా, బయట కుండా లేదా ట్యాంక్ లో నీటితో కలపడం ద్వారా అవక్షేపం ఏర్పడకుండా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈఒ మౌనిక, రైతులు పాల్గొన్నారు.

## వైరా వాసవి యూత్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

### 9 అడుగుల మట్టి గణపతి విగ్రహం నిమజ్జన వేడుకలు..





**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 18( అక్షరంన్యూస్)**

వైరా నియోజకవర్గ కేంద్రంలో వాసవి యూత్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 9 అడుగుల మట్టి గణపతి విగ్రహం నిమజ్జన కార్యక్రమం సందర్భంగా వైరా పట్టణంలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. వైరా వాసవి కళ్యాణ మండపంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ పది అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటుచేసి 11 రోజులపాటు గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా హిందూ సాంప్రదాయ బద్ధంగా మహిళలు కోలాట దళం కర్ణాటక డోలు డప్పు వాయిద్యాలతో గణపతి విగ్రహం శోభాయాత్ర ను ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విఘ్నేశ్వరుడికి ప్రసాదంగా ఏర్పాటు చేసిన 27 కేజీల లడ్డును వేలం పాట నిర్వహించారు లడ్డు వేలం పాటలో వైరా పట్టణానికి చెందిన కొణతాలపల్లి నగేష్ 51 వేల 116 రూపాయలకు 5 కేజీల లడ్డు నీ రాయల నాగేశ్వరరావు 12 వేల 116 రూపాయలకు దక్కించుకున్నారు. గణపతి హుండీ పాటను 28 వేల 116 రూపాయలకు మిట్టపల్లి నాగేశ్వరరావు హుండిని దక్కించుకున్నారు. శోభాయాత్ర అనంతరం సోమవరం నల్లచెరువులో మట్టి గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. గణపతి శోభాయాత్రలో ఆర్యవైశ్య ప్రముఖులు వర్తన సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ నూకల వాసు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కొప్పురావూరు శబరినాథ్ మిట్టపల్లి సత్యంబాబు ఆర్యవైశ్య సంఘం నాయకులు వాసవి యూత్ సభ్యులు మహిళభక్తులు పాల్గొన్నారు.

## విశ్రాంత పోలీసు అధికారులకు రెండవ విడత ఉచిత హృద్రోగ వైద్య శిబిరం.....



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం లో బుధవారం స్తంభాద్రి హాస్పిటల్ నందు విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత పోలీసు అధికారులకు రెండవ విడత హృద్రోగ సంబంధిత ఉచిత వైద్య శిబిరము సంఘ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి విశ్రాంత అదనపు ఎస్పీలు ఎస్.వి ప్రతాపరెడ్డి మరియు ఆర్ సాయి బాబా ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. వైద్య శిబిరంలో హృద్రోగ వైద్య నిపుణులుడాక్టర్ పేర్ల హర్ష తేజ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ ఇషాక్ పాషా, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోతోపుడు బండ్లు వితరణ..


**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్)**




వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారం చేసుకుంటున్న నిరుపేద మహిళలు అయిన మాటూరు పేటకు చెందిన గుత్తికొండ వసంతకుమారి నిమ్మతోట జయమ్మలకు ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ చేతుల మీదుగా రాయితీతో కూడిన తోపుడుబండ్లను లయన్స్ ఐ హాస్పటల్ నందు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ జీవనాధి కోసం నిరుపేదలు అయినా మహిళలకు వ్యాపారం చేసుకునే నిమిత్తం అందించామని వివరించారు. గతంలో కూడా ఎంతో మందికి దాదాపు 20 కు పైగా తోపుడు బండ్లను అందించామని ఆయన తెలిపారు. సద్వినియోగం చేసుకోని వ్యాపార అభివృద్ధిలో కుటుంబం ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రుశ్యామబాబు వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ క్లబ్బు కోశాధికారి మరి కంటి రాంగోపాల్ దాస్ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర రావుచింతూజు నాగేశ్వరరావు మోరంపూడి ప్రసాదరావు షేక్ జానీ ఉంద్రు అజయ్ బాబు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పడిన గండిని వెంటనే పూర్తి చేసి ...ఖమ్మం జిల్లా ఆయకట్టు పరిధిలో రెండు లక్షల ఎకరాల పంటలు కాపాడాలి...

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్)**

కూసుమంచి:- నాగార్జునసాగర్ ఎడమ కాలవ పాలేరు రిజర్వాయర్ క్రింది భాగంలో పడిన భారీ గండిని యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసి ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో రెండు లక్షల ఎకరాల పంటలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.బుధవారం తెలంగాణ రైతు సంఘం బృందం సాగర్ ఎడమ కాలువ గండి మరమ్మతులను పరిశీలించింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆగస్టు 31 సెప్టెంబర్ 1 తేదీల్లో కురిసిన అతి భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడి 18 రోజులలో అవుతున్న గండ్లు పూడ్చకపోవడంతో ఖమ్మం జిల్లాలో రెండు లక్షల ఎకరాల ఆయకట్టు పంటలు తీవ్ర ఎండల నేపథ్యంలో సాగునీరు లభించక ఎండిపోయే దశకు వచ్చాయని కొన్ని మండలాల్లో వరి పంట పొట్ట దశలో ఉందని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని లేకపోతే అతి భారీ వర్షాలు నష్టం కంటే ఖమ్మం జిల్లాలో పంటలు ఎండిపోయి భారీ నష్టం జరిగే అవకాశం ఉందని జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వ్యక్తిగత బాధ్యత తీసుకొని సాగర్ గండ్లు పూడ్చే పనులు పూర్తి చేయాలని ఆగస్టు 15 ముఖ్యమంత్రి ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు నీళ్ళు సాగర ఎడమ కాలుకి విడుదల చేసి మధిర సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలో పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు సహాయ కార్యదర్శి బిక్కసాని గంగాధర్ చింత నిప్పు చలపతిరావు సిపిఎం మండల కార్యదర్శి ఎడవల్లి రమణారెడ్డి తోటకూర వీరబాబు నున్నా లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముల్కనూర్‌లో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 18(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ఎన్పీడీసీఎల్ సబ్ డివిజన్ పరిధిలో నేడు విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహిస్తున్నారు. ఇందులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చుట, వోల్టేజి హెచ్చు తగ్గులు, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, విద్యుత్ వాడకంలో హెచ్చు తగ్గుల బిల్లులు, కేటగిరి మార్పులు, సర్వీసు రద్దు తదితర సమస్యలపై విద్యుత్ వినియోగదారులు పిర్యాదు చేయవచ్చు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పిర్యాదు స్వీకరిస్తారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఒక ప్రకటనలో సూచించారు.

## దైవదర్శనానికి వెళ్లి లక్కీడ్రాలో 25కేజీ గణేష్ లడ్డు దక్కించుకున్న ఇమ్మడిశెట్టి కనకరాజు




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 18 :**

మండలకేంద్రానికి చెందిన ఇమ్మడిశెట్టి కనకరాజు ఈ నెల 14న వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దర్శనానికి వెళ్లడం జరిగింది.అక్కడ రాజన్న దర్శనం అనంతరం బద్ది పోచమ్మ దర్శనానికి వెళ్లగా గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద నిర్వాహకులు 50 రూపాయలకు ఒక కూపన్ చొప్పున లడ్డు కొరకు లక్కీ డ్రా ఏర్పాటు చేయగా కనకరాజు తన పేరా రెండు కూపన్లు కొనుగోలు చేయడం జరిగింది.గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆదివారం డ్రా తీయగా అందులో వినాయ కుని 25కేజీ ల లడ్డు కనకరాజు వరించింది.దింతో వేములవాడ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహ కులు ఫోన్ ద్వారా కనకరాజుకు డ్రా గెలుపొంది నట్టుగా సమా చారం అందించి మంగళవారం రోజున కనకరాజు కుటుంబానికి 25 కిలోల వినాయ కుని లడ్డును అందజే శారు.లక్కీ డ్రా ద్వారా వినాయ కుని లడ్డు దక్కడంతో కనకరాజు కుటుంబం సంతోషం వ్యక్తం చేసారు.

## పాలకుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు పంపిణి

### చేసిన గౌరవ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పాలకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే మక్కాన్సగ్ పంపిణీ చేశారు..మండల పరిధిలో 34 మంది లబ్దిదారులకు 3400544/- రూపాయల కల్యాణ లక్ష్మీ , షాద్ ముబారక్ చెక్కులను. అందజేశారు.మొన్నటి వరకు వివిధ ఎన్నికలు ఉండడం వలన పాలన మొదలు కాలేదు ఇప్పటి నుంచి మండల , గ్రామాల నాయకులు మీరు అందరూ ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్న, లేదా వారు దేనికైనా ఇబ్బందులు పడితే నేరుగా అధికారుల దృష్టికి తీసుకొని రండి ఒక్కవేల వారు ఏదైనా కారణాల వలన నిర్లక్ష్యంగా ఉంటే నా దృష్టికి తీసుకొచ్చి ఆ సమస్యలకు పరిస్కారం పొందవచ్చు అని ఆయన ఈ సందర్భంగా ప్రజలతో అన్నారు.ఎ-నియోజకవర్గంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ.. ఇచ్చారు..లికాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంరామగుండం నియోజకవర్గం జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పేదవారికి అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రామగుండం నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ పథకాలు చేరువగా ఉంటాయి, మీరు అధైర్య పడద్దు ధైర్యంగా ఉండండి అని అన్నారు. లిఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటీసీలు, సర్పంచ్ లు వివిధ గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి తెలంగాణ ప్లాంటులో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వసతులు కల్పించండి

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఎన్టిపిసి తెలంగాణ ప్లాంట్ లో పనిచేస్తున్న 1600 మంది కాంటాక్ట్ కార్మికులకు వారు పని చేస్తున్న విభాగాల్లో విశ్రాంతి గదులు, వాష్ రూములు, త్రాగునీరు,క్యాంటీన్ తదితర సౌకర్యాలు కల్పించాలని బుధవారం సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు మెమోరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా ఎన్టీపీసీలో ఆయన మాట్లాడుతూ ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టులో ఓ ఐ డి ఎం ఆపరేషన్, ఎం హెచ్ పి , ట్రాక్ ఆఫర్ ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ ఏ హెచ్ పి బాయిలర్ మెయింటెనెన్స్ మరియు ఇతర విభాగాల్లో దాదాపుగా 1600 మంది కాంటాక్ట్ కార్మికులు ఉత్పత్తిలో భాగస్వామ్యులౌవుతున్నారని, వారికి కనీస సౌకర్యాలైన విశ్రాంతి గదులు, వాష్ రూములు, త్రాగునీరు,క్యాంటీన్, లైటింగ్, రోడ్లు తదితర సౌకర్యాలు కల్పించాలని, ప్రతి లొకేషన్ లో కాంట్రాక్టర్లు మారిన, పాత కార్మికులనే యధావిధిగా కొనసాగించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఎన్టిపిసి యాజమాన్యానికి మెమోరాండం ఇచ్చి విజ్ఞప్తి చేశారు.యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి ఎండి యాకుబ్, కాదాసి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేస్లీ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు

### చేసిన ఇన్స్టంట్ టాయిలెట్స్ ప్రారంభించిన...

### - డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలో స్థానిక 37వ డివిజన్ లోని బాలికల పాఠశాలలో విద్యార్థునుల సౌకర్యార్థం సుమారు అయిదు లక్షల యాభై వేల రూపాయలతో మూడు ఇన్స్టంట్ మరుగు దొడ్లను నేస్లీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా , డిఇఓ ఈ. సోమశేఖర్ శర్మ , నేస్లీ కార్పొరేట్ అఫైర్స్ మేనేజర్ వసీం అహ్మద్ , నేస్లీ ఇండియా మేనేజర్ జాకీర్ హుస్సేన్ , ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు వరలక్ష్మి , శశికళ , పారిజాత తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో కోనా కార్పస్ మొక్కలను తొలగించాలని డిమాండ్ మండల ప్రజలు...

### ప్రమాదకరమైన కోన కార్పస్..
### కోనా కార్పస్ ఈ చెట్ల వల్ల ప్రాణాపాయ వ్యాధులు సంక్రమించే అవకాశం...
### ఇకనైనా అధికారులు స్పందించి తొలగించాలి...



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల వ్యాప్తంగా పట్టణంతో పాటు పల్లె పకృతి వనంలో ఉన్న కోనా కార్పస్ మొక్కలను తొలగించాలని ప్రజల కోరుతున్నారు. కోనా కార్పస్ ఈ చెట్ల వల్ల ప్రాణాపాయ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందునా వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కాలంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక పట్టణాల్లో ఈ చెట్లను తొలగిస్తున్నారని, ఇక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా చెట్లను కట్ చేసి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.ఆ చెట్ల స్థానంలో ఆక్సిజన్ అందించే మొక్కలను అందులో భాగంగా గానుగా, వేప, పూలు, పండ్ల మొక్కలను నాటాలని కోరారు. తల్లాడ మండలంలో పల్లె ప్రకృతి వనంలో ఈ చెట్లను వేపిక పెంచారు. వెంచర్లల్లో ఉన్న కోనా కార్పస్ మొక్కలను తొలగించి ఆక్సిజన్ అందించే మొక్కలను నాటాలని కోరారు.ఇకనైనా ఉన్నత అధికారులు దృష్టి సారించి ఆ మొక్కలను తొలగించి ప్రజలకు అవసరమైన మొక్కలను పెంచి ప్రకృతిని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వీర తెలంగాణరైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే



**జ్యోతి నగర్ సెప్టెంబర్18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా ఎన్టిపిసి సిఐటియు ఆఫీసులో బుధవారం తుంగపిండి మల్లేష్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి మరియు సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం రామాచారి గారలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటం వార్షికోత్సవాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వారోత్సవాలుగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ వారోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన ఈ సమావేశంలో ఆ పోరాటం విశిష్టతను కమ్యూనిస్టులు చేసిన త్యాగాలను వారు కొనియాడారు. మన రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ప్రజాపాలన దినోత్సవంగాను, గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ సమైక్యత దినంగాను, కేంద్రంలోని బిజెపి విముక్తి పోరాటం గాను ప్రకటిస్తున్నది. వారి వారి రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా తమ నినాదాలు ఇస్తూ అవకాశవాద విధానాలు అవలంబిస్తున్నాయి. వాస్తవానికి ఆనాటి రైతాంగ పోరాటాన్ని నైజాం రజాకార్ల తో జరిగిన పోరాటంలో 2000 మంది అమరులైతే, సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలోని భారత సైన్యాలు నాలుగు వేల మందిని ఊచ కోత కోశాయి. అలా ఉద్యమాన్ని అణిచి నిజాం రాజును రాజ ప్రముఖున్ని చేసి కాపాడింది. అలాంటి కాంగ్రెస్కు ఉత్సవాలు జరుపుకునే నైతిక అర్హత లేదు. రజాకార్ల నాయకుడు కాసిం రజ్వి స్థాపించిన ఎంఐఎం పార్టీతో ఉన్న మైత్రి చెడుతుందనే భయంతో జాతీయ సమైక్యత దినంగా జరిపింది. ఈ సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్ బిజెపి దీన్ని హిందూ ముస్లిం కొట్లాటలాగాను, ముస్లింల నుండి హిందువుల విముక్తి జరిగినట్లుగా తప్పుడు ఆలోచనలతో ముస్లింల పైన హిందువులను రెచ్చగొట్టే విధంగా దీన్ని విమోచన దినంగా జరుపుకోవడం సిగ్గుచేటు. ఆనాటి సాయుధ పోరాటానికి కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు నాయకత్వం వహించారు. మల్లు స్వరాజ్యం, భీంరెడ్డి నరసింహారెడ్డి, మల్లు వెంకట నరసింహారెడ్డి, రావి నారాయణరెడ్డి, ముగ్దుం మోహినుద్దీన్ లాంటి అనేకమంది కమ్యూనిస్టు నాయకులు ఈ పోరాటంలో వీరోచిత పోరాటం నడిపారు అందుకే ఈ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులే అని వారు వివరించారు. ఆనాటి నైజాం రాజుకు, రజాకార్లకి దేశ్ ముక్ లకు, జమీందారులు, జాకీర్దారులు, భూస్వాములు, పటేళ్లు, పట్వార్లకు వ్యతిరేకంగా కుల మతాలకు అతీతంగా దోపిడీకి వ్యతిరేకంగా, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ (సంఘం) ఆధ్వర్యంలో రైతాంగం పోరాటం చేశారు. అందుకే ఈ పోరాటాన్ని ప్రపంచంలోనే ఒక విశిష్టమైన విప్లవాత్మకమైన పోరాటంగా వర్ణించబడింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్ బిక్షపతి, ఎం రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, పి నాగలక్ష్మి నాంసాని శంకర్ తుంగ పిండి మల్లేష్, ఎం సాంబయ్య, విజయ్ గారలు పాల్గొన్నారు

# క్రైస్తవ సమస్యలు పరిష్కరించండి...

### చైర్మన్ కలిసిన ఎఐసిసి నాయకులు ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్)**

కల్లూరు : ఎన్నో ఏళ్లుగా పరిష్కారం నకు నోచుకోని క్రైస్తవ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కు అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. బుధవారం టీజీఎం ప్రేయర్ టవర్ లో రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ హైదరాబాద్ నందు వారి కార్యాలయంలో కలిసి సమాజంలో ప్రజలను సత్యమార్గము వైపు నడిపించుటకు సత్యాన్ని ప్రకటించే నిరుపేద పాస్టర్లకు గౌరవ వేతనం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. నూతనంగా నిర్మించబోయే మందిరాలకు పర్మిషన్ ఇప్పించాలని కోరారు. ఒక మనిషి చనిపోతే వారి అంత్యక్రియలు నిర్వహించడానికి క్రైస్తవులకు స్థలాలు లేవని వారికి స్మశాన వాటికలు కొరకు స్థలం ఇప్పించాలని కోరారు. క్రైస్తవ సమాజానికి క్రిస్టియన్ భవన్ నిర్మించాలని, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ లోన్స్ ఇప్పించాలని, నూతన మందిరాల నిర్మాణం కొరకు నిధులు ఇవ్వాలని, క్రైస్తవులకు బిసిసి సర్టిఫికెట్ ఇవ్వాలని,అర్హత కలిగిన పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ ఇవ్వాలని వారు కోరారు. ఇట్టి విషయాలపై స్పందించిన తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ కొద్దికాలంలోనే సమస్యలకు పరిష్కారం అయ్యే దిశగా ప్రభుత్వము తో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కు క్రైస్తవ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్, గౌరవ సలహాదారులు తేలూరి సంజీవరావు, ఉపాధ్యక్షులు దయాకర్, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, నియోజకవర్గ కన్వీనర్ కెనడిరాజు, ఆయా మండలాల అధ్యక్షులు ఓనేసిము,మేషెక్, పాట్ అద్యక్షులు జయరాజు పోల్గొన్నారు.

## జెర్రిపోతుల పెద్ద రోశయ్య మృతికి సిపిఐ(ఎం) ఘనమైన నివాళులు ...



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్)**

సిపిఐ(ఎం) వైరా రూరల్ మండల కార్యదర్శివర్గ సభ్యులు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా మండలం అధ్యక్షురాలు జర్రిపోతుల పుష్పరాజ్యం భర్త సిఐటియు నాయకులు జెర్రిపోతుల పెద్ద రోశయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. మృతుని భార్య జర్రిపోతుల పుష్పరాజ్యం ఐద్వా వైరా రూరల్ మండలం అధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు. ఇద్దరు కుమారులు ప్రవీణ్, వినోద్ సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులుగా పనిచేస్తున్నారు. బుధవారం వైరా మండలం కొండకొడిమ గ్రామంలో జెర్రిపోతుల రోశయ్య దేశ దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు జెర్రిపోతుల పెద్ద రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సిపిఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు తూము సుధాకర్, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్ రావు, నాయకులు తాళ్లూరి నాగేశ్వరరావు, దొంతెబోయిన గంటమ్మ యనమద్ది రామకృష్ణ, అచ్చారావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హమాలి కార్మిక సంఘం నాయకులు, బంధువులు, స్నేహితులు తదితరులు నివాళులు అర్పించారు.

## పలుచోట్ల ఘనంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 18 (అక్షరం న్యూస్):**
ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకలను వేములవాడ పట్టణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు....శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్య వైశ్య వాసవి నిత్య అన్న సత్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నా ఆర్యవైశ్యులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాశెట్టి రవీందర్, ప్రముఖ వ్యాపారవేత్త నగుబోతు రవీందర్, సత్రం ఫుడ్ కమిటీ అధ్యక్షుడు బుస్సదశరథం, వేములవాడ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు రేణికింది అశోక్, వారితోపాటు కటుకూరి శ్రీనివాస్, పాల్గొన్నారు.రక్త దాన శిబిరాలు.. వేములవాడ పట్టణంలో శ్రీ మహాలింగేశ్వర గార్డెన్స్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ లో రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు..అన్నదానాలు.. వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయ సమీపంలో కొత్త జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు...పుట్టిన రోజు సందర్భంగా అగ్రహారం ఆంజనేయ స్వామి వారిని ప్రభుత్వ విప్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.

## కోమల్ల అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రసాన



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 18:**
మండలంలోని కోమల్ల అంగన్వాడీ కేంద్రంలో ఆరు నెలలు నిండిన చిన్నారులకు బుధవారం అంగన్వాడీ టీచర్లు వారి తల్లుల సమక్షంలో అన్నప్రసాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ చిన్నారులకు ఆరు నెలలు పూర్తిగా నిండే వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలలు పూర్తిగా నిండక పిల్లలకు అనుబంధ ఆహారన్ని ఇవ్వడం ప్రారంభించాలని అన్నారు. పిల్లలకు నిల్వ వుంచిన ఆహారన్ని ఇవ్వకూడదని, ఎప్పటికప్పుడు తయారు చేసిన పలుచటి జావా లాంటి ఆహారన్ని మాత్రమే ఇవ్వాలని తల్లులకు సూచించారు. అలాగే తల్లి పాలతో పాటు అరటి, అపిల్ గుజ్జు పిల్లలకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి త్రివేణి, అంగన్వాడీ టీచర్లు ప్రేమలత, సుప్రియ, ఫాతిమాబేగం తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం-మహదానం



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:**
-వెల్గటూర్ గ్రామంలోని శ్రీ రామ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్బంగా బందెల లావణ్య-నరేష్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అట్టి అన్నదాతలను ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి స్వామివారియొక్క జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో కుటుంబ సమేతంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...!

**పుట్టినరోజు సందర్భంగా రాజన్నను దర్శించుకున్న వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ -వనజ.
ఆది దంపతులను ఘనంగా శాలువాతో సన్మానించిన ఆలయ ఉద్యోగుల సంఘం సభ్యులు.
ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి లడ్డు ప్రసాదాన్ని అందచేసిన ఆలయ ఈవో వినోద్ రెడ్డి.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 18 (అక్షరం న్యూస్):**
వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా బుధవారం రోజున కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొనే ముందు రాజన్నకు ప్రీతికరమైన కోడె మొక్కు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రభుత్వవిప్ దంపతులకు కళ్యాణమండపం లో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు.ఆలయ ఈఓ వినోద్ రెడ్డి శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.వీరి వెంట ఏ ఈ ఓ బి.శ్రీనివాస్, జి.రమేష్ బాబు ,పర్యవేక్షకులు తిరుపతి రావు ఉన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మ దిన సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం ఘనసన్మానం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మ దిన సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ ఏ ఈ ఓ లు బి.శ్రీనివాస్, జి .రమేష్ బాబు లు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు

# రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం



**రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్ /సెప్టెంబర్ -17(అక్షరం న్యూస్ )**
ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న తెలంగాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పాలాభిషేకం నిర్వహించారు. సందర్భంగా గజ్జల రాజు మాట్లాడుతూ గల్ఫ్ దేశాలకు వెళ్ళిన తర్వాత అక్కడ పడుతున్న బాధలు, వేర్వేరు కారణాలతో అక్కడ మృతి చెందే ఘటనలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబాలను ఆదుకోడానికి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నదని వారు అన్నారు గల్ఫ్‌లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది అని ఈ ఎక్స్‌గ్రేషియా 2023 డిసెంబర్ 7 తర్వాత మరణించిన గల్ఫ్ కార్మికులకు వర్తింపజేయనున్నట్లు అంతేకాకుండా .. గల్ఫ్ కార్మికుల వెల్ఫేర్ కోసం అడ్వైజరీ కమిటీ , బతుకుతెరువు కోసం తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్ళిన తర్వాత అక్కడ పడుతున్న బాధలు, వేర్వేరు కారణాలతో అక్కడ మృతి చెందే ఘటనలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబాలను ఆదుకోడానికి ఈ నిర్ణయం తీసుకుంది అన్నారు వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యావకాశాలను కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం పై ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కీ సహకరించిన మంత్రుల కు ధన్యవాదాలు తెలిపారు అనంతరం రాష్ట్ర నాయకులు చక్రదర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను మాటలు చెప్పిందే కానీ ఎలాంటి సంక్షేమం కోసం పాటుపడలేదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్ఫ్ కార్మికుల కు గల్ఫ్ కార్మికులకు అండగా పార్టీ ఉంటుందని నిరూపించారని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ పెద్ది గారి శ్రీనివాస్, ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్ మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి ,యువత అధ్యక్షులు రంజాన్ నరేష్, మిరుదొడ్డి భాను, కలకొండ లక్ష్మి కిషన్ రావు, అంజన్ రావు, అగుల్ల రాజేశం, జనగామ శ్రీనివాస్, ఎండి షాదుల పాప,దేవి రెడ్డి, మట్ట రాణి ,మిడిదొడ్డి దేవేందర్, ఆంజనేయులు,ఆనమేని రాజు, కనివేని శ్రీనివాస్,బండి శ్రీకాంత్, తలారి నర్సింలు, జంగ రాజు,చంద్రమౌళి, ముత్యాల దేవేందర్, తాల్ల అజయ్, ముచ్చర్ల రాఘవేందర్ రెడ్డి , కావటి మహిపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు..

## బ్యాంక్ స్ట్రీట్ లో మహా అన్న వితరణ



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 18:**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని బ్యాంక్ స్ట్రీట్ ఆధ్వర్యంలో గణేష్ నికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు మహా అన్నదాన( అన్న వితరణ ) కార్యక్రమం ఏర్పాటు చేశారు
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్. మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ జిల్లా నాయకులు గాదే మహేందర్ రెడ్డి పాల్గొని వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అన్నదాత కోళ్ల సాయి కుమార్ గౌడ్ కోళ్ల రవి గౌడ్ ఆకుల మహేష్ కందుల అనిల్ కుమార్ ఇమ్మడిశెట్టి శివరాం రంగు రాజు బొల్లం రంజిత్, కొన్నె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పందుల బెడద నివారించాలని పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -17(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల కేంద్రంలో తమ్ముడు పందుల బెడద లేకుండా కఠిన చర్యలు తీసుకున్నారని పట్టణ వీధులు అయినా స్థానిక ఎస్సీ కాలనీ, వెంకటేశ్వర దేవాలయం వద్ద, పోతుగల్ కు వెళ్లే రహదారి వెంట పందులు గుంపులు గుంపులుగా సైరవిహారం చేస్తున్నాయని, జాతీయ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పందులు పరిసరాలు అపరిశుభ్రం చేస్తున్నాయని పందులను వీధుల్లోకి వదలడంతో వర్షాకాలంలో ప్రజలకు మలేరియా, డెంగ్యూ, మెదడువాపు, టైఫాయిడ్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందనిఅధికారులు స్పందించి ముస్తాబాద్ లో పందుల బెడద లేకుండా చర్యలు చేపట్టాలని కోరమన్నారు .వీరితో పాటు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ తదితరులు ఉన్నారు

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -17(అక్షరం న్యూస్ )**
వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండులోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు ఆది శీనన్న అని, పదవి ఉన్నా లేకున్నా అనుక్షణం ప్రజల కోసమే పరితపించే నాయకుడు అని అన్నారు, ప్రజలకు మంచి చేయాలన్నది ఆది శ్రీనివాస్ సంకల్పంఅని,ఆ సంకల్పం నేడు ఆయన్ని ప్రజానాయకుడిగా వేలాది ఓట్ల మెజార్టీతో శాసనసభ్యునిగా గెలిపించిందని, నియోజకవర్గంలో తిరుగులేని ఎదురులేని నాయకుని చేసిందన్నారు వారు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ పెద్ది గారి శ్రీనివాస్, ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్ మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి ,యువత అధ్యక్షులు రంజాన్ నరేష్, మిరుదొడ్డి భాను, కలకొండ లక్ష్మి కిషన్ రావు, అంజన్ రావు, అగుల్ల రాజేశం, జనగామ శ్రీనివాస్, ఎండి షాదుల పాప,దేవి రెడ్డి, మట్ట రాణి ,మిడిదొడ్డి దేవేందర్, ఆంజనేయులు,ఆనమేని రాజు, కనివేని శ్రీనివాస్,బండి శ్రీకాంత్, తలారి నర్సింలు, జంగ రాజు,చంద్రమౌళి, ముత్యాల దేవేందర్, తాల్ల అజయ్, ముచ్చర్ల రాఘవేందర్ రెడ్డి , కావటి మహిపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు..

## కొత్త బైలా ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి ప్రగతి సంఘం సీనియర్ సభ్యుడు మీస మహేష్



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 18(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని కో ఆపరేటివ్ సొసైటీ 68 వ మహాసభ ఈనెల 27న జరగనుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ల ఎన్నికల ప్రచారం కొరకు 14 రోజుల సమయం ఉండగా, కొత్త ప్రతిపాదనలో 9 రోజులకు తగ్గించేందుకు తీసుకువచ్చిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సొసైటీ సీనియర్ సభ్యుడు కొత్తపల్లి గ్రామానికి చెందిన మీస మహేష్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సంఘ సభ్యులు డిమాండ్ చేస్తున్న ఏ గ్రామానికి చెందిన డైరెక్టర్ ను ఆ గ్రామ సభ్యులు ఎన్నుకునే పద్ధతిని తీసుకువస్తే సభ్యులకు ఎప్పటికప్పుడు పరపతి సంఘం యొక్క సమాచారం చేరుతుందని, ఆ దిశగా పాలకవర్గం ఆలోచన చేయాలని దీనిపై మహాసభలో ఏకవాక్య తీర్మానం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# బాధిత కుటుంబాలకు చేయూత



**జఫర్ గడ్,సెప్టెంబర్18, (అక్షరంన్యూస్) :**
జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలో మరియు వడ్డే గూడెంకు చెందిన వివిధ కుటుంబాలకు చెందిన వ్యక్తులు ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందగా వెంటనే ఈ విషయం తెలుసుకున్న జఫర్ గడ్ గ్రామానికి చెందిన పట్టపురి దాస్ గౌడ్ ( సంతోష్ కుమార్ ) ఆర్థిక సహాయంగా వివిధ కుటుంబాలకు బుధవారం 25.కిలోల చొప్పున బియ్యం అందజేశారు.ఈ సందర్బంగా గ్రామస్తులు పట్టపురి దాస్ చేస్తున్న సేవ కార్యక్రమాలుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిదంగా నిరుపేదలకు సహాయం చేయటం సంతోషంగా ఉంది అని పట్టపురి దాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు మాతరసి రమేష్,నాయకులు సుమన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లిలో జడ్పీ సీఈఓ పర్యటన



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 18(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్, వంగర గ్రామాలలో బుధవారం హనుమకొండ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి విద్యాలత పర్యటించారు. ఈ సందర్భంగా "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని పారిశుద్ధ్యం తదితర పనులను పరిశీలించారు. ముల్కనూర్ గ్రామంలోని బాలికల పాఠశాలలో పారిశుద్ధ్యం, కిచెన్ షెడ్ మొదలగునవి పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధం లో భాగంగా స్టీల్ వస్తువులను వాడకంలోకి తీసుకువచ్చేలా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకు ను ప్రారంభించారు.మండలంలోని వంగర గ్రామాన్ని సందర్శించి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామంలోని తోట పంటలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం, ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, వంగర కార్యదర్శి గుడిగందుల మధు, ఏపీవో కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విధులను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలి -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



### అవేన్యూ ప్లాంటేషన్ సంరక్షణ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జూలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -18 అక్షరం న్యూస్**

మండలంలో అధికారులకు ప్రభుత్వం కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జూలపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందే దిశగా ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జూలపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ అర్హులైన ప్రజలకు గ్యారెంటీ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద నాటిన మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జూలపల్లి తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ ధరణి దరఖాస్తులు, మీసేవ కేంద్రం ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లు మొదలగు వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో జరుగుతున్న ఎన్.సి.డి సర్వే నాణ్యతను పర్యవేక్షించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జూలపల్లి మండల తహసిల్దార్ స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, మండల ప్రత్యేక అధికారి శంకర్, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఏపిఓ సదానందం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్**



పెద్దపల్లి పట్టణంలోనీ ప్రభుత్వ బాలుర పాఠశాల చెందిన ముక్కెర సమిత రాష్ట్ర పతక విజేత మరియు జాతీయ క్రీడాకారిణి మరియు ముక్కెర సందీప్ గత శనివారం కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఎంపిక పోటీలు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు వీరిని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సురేంద్ర ప్రసాద్ మరియు ఎం.ఈ.ఓ సురేంద్ర కుమార్ పాఠశాల అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖాద్రీని అరెస్ట్ చేయాలి

### అదనపు కలెక్టరుకు ఏబివిపి నేతల ఫిర్యాదు



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్**

విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో పరారీలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖాద్రీని వెంటనే అరెస్ట్ చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టరు అరుణశ్రీకి బుధవారం ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఏబీవీపి విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ మాట్లాడుతూ కాల్వశ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న అబ్దుల్ ఖాద్రి సదానందం ఇద్దరు ఉపాధ్యాయులు విద్యార్థినీల పట్ల జరిపిన చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులకు చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇలాంటి ఘటనలు పూనరరవృత్తం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ నగర కార్యదర్శి అజయ్ నాయకులు అరవింద్ సాయి తేజ సందీప్ తదితరులు ఉన్నారు

## అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రాసన

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:**

మండలంలోని కిష్టంపేట గ్రామంలో రెండవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు బుధవారం అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గీసా దేవేంద్ర, ఆయమ్మ, వనిత, ముఖ్య అతిధి గ్రామ కార్యదర్శి, భాగ్యలక్ష్మి, మరియు బాలింతలు శివాని, మానస, రేష్మ, పాల్గొన్నారు.



## శ్రీరాంనగర్ 'ఏ' బ్లాక్ లో లడ్డు వేలం పాట హోరాహోరి.

### రామసుబ్బారెడ్డి దక్కించుకున్న మహా లడ్డు



**కొండాపూర్ సెప్టెంబర్ 18 అక్షరం ప్రతినిధి**

కొండాపూర్ డివిజన్ శ్రీ రామ్ నగర్ కాలనీ లో వినాయకుని లడ్డు వేలం పాట హోరాహోరీగా సాగింది. గణపతి లడ్డు వేలం పాట అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం మంగళవారం సాయంత్రం లడ్డు వేలం పాటలో రామసుబ్బారెడ్డి, కత్తుల శ్రీనివాస్, చిట్ పందు రాము పాల్గొని వారి మధ్య హోరాహోరి పోటీ సాగి చివరకు రామసుబ్బారెడ్డి మూడు లక్షల ఇరవై ఒక్క వేలకు (3,21,000) కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్నగర్ అసోసియేషన్ అధ్యక్షులు కే శివకుమార్ మాట్లాడుతూ వినాయకుని లడ్డు రామసుబ్బారెడ్డి కైవసం చేసుకున్నందున వారికి కృతజ్ఞతలు తెలిపి గణనాథుని ప్రసాదం వారికి వారి కుటుంబానికి శుభం జరగాలని, కీర్తి సంపదలు పొందాలని గణపతిని ప్రార్థిస్తున్నానని అన్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో ఈ వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లడ్డు కైవసం చేసుకున్న రామసుబ్బారెడ్డి కి ఆయురారోగ్యాలుతో, సుఖ సంతోషాలతో లంబోదరని ఆశీర్వాదాలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న వినాయక చవితి మహోత్సవం కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా అందరి సహాయ సహకారాలతో విజయవంతంగా జరుపుకున్నందుకు నివాసులకు అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని షేక్ చాంద్ పాషా తెలిపారు. కార్యక్రమంలో రమణ, తిరుపతి యాదవ్, రాము, వెంకట్, కార్తీక్ శ్రీనివాస్, అరుణ్ కుమార్ రెడ్డి, ధనుంజయ్ కాలనీవాసులు అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉద్యోగులకు క్వాటర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్:**

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3 %ఒ% అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 207 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 71 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 30 మంది ఉద్యోగులు హాజరై 27 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్వోటుజియం బండి సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, డివై.పి.ఎం. గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జన వేడుకలు....!

**వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం.**

**సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపిన ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 18 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో గత రెండు రోజులుగా నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసినట్లు ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ నిమజ్జన వేడుకలు ఎంతో వైభవంగా, ప్రశాంతంగా జరిగాయని, సహరించిన మున్సిపల్, రెవెన్యూ, దేవాదాయ, అగ్నిమాపక, ఇతర అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరిపి, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ వారికి సహకరించిన వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గణేష్ మండపాల నిర్వాహకులకు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున అభినందనలు, ధన్యవాదాలు తెలుపుతున్నామని ప్రకటనలో పేర్కొన్నారు.

## మధిరలాగే మంథనిలో దళితబంధు నిధులు విడుదల చేయాలి - దళితబంధు సాధన సమితి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గం మధిర లాగే మంథనిలో సైతం రెండో విడుత దళితబంధు నిధులను విడుదల చేయాలని దళితబంధు సాధన సమితి నియోజకవర్గం అధ్యక్షులు ఊట్ల శ్రీనివాస్, డివిజన్ ఉపాధ్యక్షుడు ఆర్ల స్వామి, కోశాధికారి గద్దల శంకర్ ఒక ప్రకటనలో కోరారు. సమాజంలో రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ వర్గాలకు ఆర్థిక పరిపుష్టి కల్గించడానికి గత ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి మొదటి విడుత అందించగా రెండో విడుత సైతం పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ పూర్తయిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం దళితబంధు పథకాన్ని కొనసాగిస్తామని మ్యానిఫెస్టోలో చేర్చడంతో పాటు అదనంగా సహాయాన్ని పెంచుతామన్నారని గుర్తుచేశారు. అందులో భాగంగా పథకం అమలు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా మంత్రులు ఎవరికివారు వారి నియోజకవర్గాలలో అమలు చేసుకుంటున్న నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు దళితబంధు పథకానికి ఎంపికయిన మంథని నియోజకవర్గానికి చెందిన 1100 మందికి నిధుల విడుదలకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దళితుల విషయంలో పార్టీ పట్టింపులకు పోకుండా రెండో విడుతకు ఎంపికైన లబ్ధిదారులకు తక్షణం నిధులు విడుదల చేయించి దశల వారీగా నియోజకవర్గానికి చెందిన దళితులందరికి ఈ పథకం ద్వారా లబ్ది జరిగేలా చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబును వారు కోరారు.

## రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన పరికరాలు సిద్ధం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కంటి శస్త్ర చికిత్స సేవా విభాగాన్ని త్వరితగతిన ప్రారంభించాలి**

**డెంటల్ ఫీలింగ్ సేవలు ప్రారంభించడం ప్రశంసనీయం -జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -18 అక్షరం న్యూస్:**

జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ 4 లక్షల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన వైద్య పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ పరికరాలను వినియోగించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో నూతనంగా నిర్మాణం అవుతున్న కంటి శస్త్ర చికిత్స విభాగాన్ని కలెక్టర్ పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేసి కంటే శస్త్ర చికిత్స విభాగాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కంటి చికిత్స విభాగంలో కలెక్టర్ 7 లక్షల రూపాయలు ఖర్చు చేసి అవసరమైన పరికరాల కొనుగోలు చేశారు. జిల్లా ఆస్పత్రిలోని డెంటల్ ఓపి పరిశీలించిన కలెక్టర్ డెంటల్ విభాగంలో 2 లక్షలతో కొనుగోలు చేసిన పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. డెంటల్ ఫీలింగ్ సేవలు ప్రారంభించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యులను ప్రశంసించారు. ఆస్పత్రి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చిత్తశుద్ధితో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు డెంటల్ కంటి శస్త్ర చికిత్స డాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# బిజినెస్

# డాలర్ ఆధిపత్యానికి గండి



చమురును కేవలం డాలర్లలోనే విక్రయించాలని సౌదీ అరేబియా, అమెరికా మధ్య 1974 జూన్ 8న ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది జూన్ 9తో ఆ ఒప్పందానికి గడువు తీరిపోయింది. ఒప్పందాన్ని కొనసాగించకూడదని సౌదీ నిర్ణయించింది. ఇది ప్రపంచార్థికంపై విస్తృత ప్రభావం చూపనుంది. చమురును డాలర్లలోనే విక్రయించాలనే ఒప్పందం కుదరడానికి ముందు– అమెరికా కరెన్సీ విలువ ఆ దేశం వద్దనున్న బంగారం నిల్వలతో ముడివడి ఉండేది. దీన్ని గోల్డ్ స్టాండర్డ్‌గా వ్యవహరించేవారు. 1974లో సౌదీ తదితర అరబ్ దేశాలు చమురు ఉత్పత్తిని పరిమితం చేయడంతో ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగిపోయాయి. దాంతో అమెరికా రంగంలోకి దిగి సౌదీ అరేబియా డాలర్లలోనే చమురు అమ్మకాలు జరపాలని, మిగులు ఆదాయాన్ని అమెరికా ప్రభుత్వ బాండ్లలో మదుపు చేయాలని ఒప్పించింది. దానికి బదులుగా సౌదీకి సైనిక, ఆర్థిక సహాయం చేస్తానని ఒప్పందం కుదుర్చుకుంది. అప్పటి నుంచి సౌదీతోపాటు చమురు ఎగుమతి దేశాల సంఘ (ఒపెక్) సభ్యదేశాలన్నీ డాలర్లలోనే చమురు అమ్మకాలు జరపడంతో 'పెట్రో డాలర్' అనే పదబంధం ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతర్జాతీయ విపణిలో అనేక వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లు డాలర్లలోనే కొనసాగడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికాకు ఆధిపత్యం దక్కింది. డాలర్‌కు గిరాకీ పెరిగిపోవడంతో ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే దాని విలువ అమాంతం పెరిగింది. అందరికీ డాలర్లు అవసరం కావడంతో, దానినే తన ఆయుధంగా మలచుకునే సౌలభ్యం అమెరికాకు ఏర్పడింది. ఉక్రెయిన్ యుద్ధం వల్ల రష్యా మీద అమెరికా ఆర్థిక ఆంక్షలు విధించడం డాలర్ ఆయుధీకరణకు నిదర్శనం. అమెరికాకు ఎదురుతిరిగే దేశాలకు డాలర్లు చిక్కకుండా చేస్తే వాటి ఎగుమతులు, దిగుమతులకు విఘాతం కలుగుతుంది. పెట్టుబడులూ ఆగిపోతాయి. డాలర్‌తో పోలిస్తే ఆ దేశాల కరెన్సీ విలువ పడిపోయి విదేశీ రుణాలపై అసలు, వడ్డీ చెల్లింపు మోయలేని భారమవుతుంది. చైనాపై అమెరికా వాణిజ్య యుద్ధం కూడా డాలర్ ఆధిపత్యానికి మరో కోణమే. దీన్ని సహించని రష్యా, చైనాలు డాలర్‌కు ప్రత్యామ్నాయంగా స్థానిక కరెన్సీలలోనే లావాదేవీలు జరపాలని నిశ్చయించాయి. బ్రిక్స్ వేదికగా డాలర్‌పై సమర శంఖం పూరించాయి. పెట్రో డాలర్‌కు సౌదీ అరేబియా స్వస్తి చెప్పడం బ్రిక్స్‌కు కలిసివస్తుంది. చమురు అమ్మకాలకు ఇక నుంచి డాలర్లతోపాటు చైనా యువాన్, ఐరోపా సమాఖ్య (ఈయు) యూరో, జపనీస్ యెన్‌లలోనూ చెల్లింపులు స్వీకరిస్తానని సౌదీ ప్రకటించింది. బిట్ కాయిన్లు, డిజిటల్ కరెన్సీలలో కూడా చెల్లింపులు స్వీకరించే అంశాన్ని పరిశీలిస్తోంది. వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు కలిసి ఉమ్మడి డిజిటల్ కరెన్సీ(సీబీడీసీ)ని వెలువరించే ప్రయత్నంలో ఉన్నాయి. సౌదీ ఇప్పటికే చైనాతో స్థానిక కరెన్సీలలో చమురు అమ్మకాలు జరపడానికి ఒప్పందం కుదుర్చుకొంది. భారత్, సౌదీలు కూడా ఇలాంటి ఒప్పందం కుదుర్చుకోవడానికి సంప్రదింపులు జరుపుతున్నాయి. పెట్రో డాలర్‌కు తెరపడటంతో అమెరికా కరెన్సీ విలువ కుప్పకూలిపోతుందా అనే సందేహం వ్యక్తమవుతోంది. అమెరికా ఆధిపత్యానికి గండి కొట్టాలని చైనా, రష్యా గట్టి పట్టుదల ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు చైనా పంతం నెగ్గడం కష్టమే. 2024 జనవరి నాటికి జపాన్ తరవాత అత్యధిక అమెరికా ప్రభుత్వ బాండ్లను కొన్న దేశం చైనాయే. జపాన్ వద్ద 1.15 లక్షల కోట్ల డాలర్ల బాండ్లు ఉండగా, బీజింగ్ వద్ద 80,000 కోట్ల డాలర్ నిల్వలు ఉన్నాయి. భారత్ వద్ద కూడా 23,600 కోట్ల డాలర్ల బాండ్లు ఉన్నాయి. చైనా కనుక అమెరికా బాండ్లను ఉన్నపళాన అమ్మేస్తే డాలర్ విలువ తగ్గిపోతుంది కానీ, దాంతోపాటే చైనాకూ నష్టం వాటిల్లుతుంది. దీన్ని నివారించడానికి చైనా డాలర్లతో బంగారం కొంటోంది. 2015లో చైనా విదేశ మారక ద్రవ్య నిల్వల్లో బంగారం వాటా రెండు శాతం. 2023లో అది 4.3శాతానికి పెరిగినట్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) తెలిపింది. గత రెండేళ్లలో వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు కూడా బంగారం కొనుగోళ్లను పెంచాయని ఐఎంఎఫ్ ఫస్ట్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్ వెల్లడించారు. చైనా స్థానిక కరెన్సీలు, బంగారం, డిజిటల్ కరెన్సీల రూపంలో డాలర్‌పై బహుముఖ దాడి చేయబోతోంది. ఇతర దేశాలు కూడా తమకు అనువైన రీతిలో డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకొంటున్నాయి. చైనా, రష్యా, ఇరాన్ వంటి దేశాలు డాలర్‌కు పాతర వేయాలని చూస్తుంటే, ఇతర దేశాలు డాలర్‌పై ఆధారపడటం తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. అయినాసరే, ఇప్పుడప్పుడే డాలర్ ఆధిపత్యానికి తెరపడబోదని ఐఎంఎఫ్ గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ ఏడాది మార్చి నాటికి ప్రపంచ దేశాల వద్ద 11.45లక్షల కోట్ల డాలర్ల విదేశ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయి. వాటిలో 58.41శాతం డాలర్లేనని ఐఎంఎఫ్ వెల్లడించింది. ఒకటి మాత్రం స్పష్టం– అమెరికా రాజకీయ విధానాలు ఆ దేశంతోపాటు మిగతా ప్రపంచంపైనా విస్తృత ఆర్థిక ప్రభావాన్ని కనబరుస్తున్నాయి.

## ప్లాస్టిక్ కవర్లలో ఆహారం వద్దు.. స్పందించిన జొమాటో సీఈఓ



ప్లాస్టిక్ వినియోగం పెరగడంపై చాలాకాలంగా ఆందోళనలు మొదలయ్యాయి. ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఈ ప్లాస్టిక్ భూతం గురించి ఎందరో నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇటీవలే లైఫ్‌స్టైల్ నిపుణుడు ల్యూక్ కౌటిన్హో హాట్ ఫుడ్ ప్యాకేజింగ్ కోసం ప్లాస్టిక్ బాక్స్‌లు ఉపయోగించడం వల్ల కలిగే అనారోగ్య సమస్యల గురించి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. వాటివల్ల కలిగే ప్రమాదాల గురించి తీవ్ర ఆందోళనలు వ్యక్తంచేశారు. అంతే కాదు ఫుడ్ డెలివరీలు అందించే సంస్థలను ట్యాగ్ చేశారు. ప్లాస్టిక్ కవర్లు, బాక్సుల్లో వేడి ఆహారపదార్థాలు వేయడం ఆరోగ్యానికి చాలా ప్రమాదం అని కౌటిన్హో తెలిపారు. "ఆహారం వేడిగా ఉండాలని ఆర్డర్ పెట్టే ప్రతీ యూజర్ కోరుకుంటారు. దీంతో రెస్టారంట్లు ఫుడ్‌ను ఎక్కువ వేడి చేసి అలానే ప్లాస్టిక్ బాక్స్‌ల్లో అందిస్తారు. ఇది చాలా ప్రమాదకరం. ఇలాంటి ఆహారం తినడం వల్ల అనారోగ్యం బారినపడతారు" అని ఇన్‌స్టా వేదికగా పోస్ట్ చేశారు. ఇలాంటి ఫుడ్ తీసుకుంటే వచ్చే సమస్యల గురించి ప్రస్తావించారు. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లను ట్యాగ్ చేస్తూ.. "స్విగ్గీ, జొమాటో, రెస్టారంట్లు, బయోడిగ్రేడబుల్ నాన్– ప్లాస్టిక్ బాక్స్‌ల్లో ఫుడ్ డెలివరీలు అందించేలా మీ భాగస్వాములతో కలసి పనిచేయండి. ఇప్పటికే చాలా రెస్టారంట్లు ప్లాస్టిక్ వినియోగించకుండానే ఫుడ్ ఆర్డర్లు అందిస్తున్నాయి. ఈ మార్పు తెచ్చే సత్తా మీకుంది" అని రాసుకొచ్చారు. దీనిపై జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ స్పందించారు. "ఇలాంటి ఆలోచన తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు. నాన్– ప్లాస్టిక్ వైపు మారేందుకు ప్రయత్నం చేస్తాం. ఇకపై సురక్షితమైన ఆహార ప్యాకేజింగ్ అందించే రెస్టారంట్లను హైలైట్ చేస్తాం. ఇది కస్టమర్లకు ఉపయోగకరంగా ఉంటుంది" అని సమాధానమిచ్చారు. అంటే ఇకపై జొమాటోలో ప్యాకింగ్ విషయంలోనూ ప్రత్యేక ఎంపికలు ఉండనున్నట్లు తెలుస్తోంది.

## అమాయకుల జాబితా!



శ్రీకృష్ణదేవరాయల వారి సభ జరుగుతోంది. ఒక అరబ్ దేశస్థుడు వచ్చి... తనను తాను గుర్రాల వర్తకుడిగా పరిచయం చేసుకున్నాడు. సంచిలోంచి ఏదో చిత్రం తీసి రాజుకు చూపించాడు. అది ఓ అందమైన, బలమైన అరేబియన్ గుర్రానికి సంబంధించింది. రాయలవారికి బాగా నచ్చింది. సమావేశ మందిరం బయటకు వచ్చి, అక్కడున్న గుర్రాన్ని చూశారు. 'నాకు ఇలాంటివి ఓ ఇరవై కావాలి' అన్నారు రాయలు. 'యాభైవేల బంగారు నాణేలు అవుతాయి. ముందు పదివేల బంగారు నాణేలు ఇవ్వండి. మూడు రోజుల్లో గుర్రాలను మీకు అందించి, మిగతా సొమ్ము తీసుకుంటాను' అన్నాడు ఆ వర్తకుడు. ఎలాగైనా వాటిని సొంతం చేసుకోవాలనుకున్న రాయలు మరో ఆలోచన చేయకుండా వర్తకుడికి పదివేల బంగారు నాణేలు ఇప్పించారు. పది రోజులు గడిచాక ఓరోజు రాయలవారికి గుర్రం సకిలింపు వినిపించింది. అప్పుడు ఆ వర్తకుడి విషయం గుర్తొచ్చింది. ఇంతలో తెనాలి రామలింగడు, రాజుకు ఎదురుగా కూర్చొని ఏదో రాస్తూ కనిపించాడు. 'ఏం రాస్తున్నావు రామలింగా?' అని అడిగారు రాయలు. 'మన రాజ్యంలోని అమాయకుల పేర్ల జాబితా మహారాజా!' అన్నాడు రామలింగడు. 'ఏదీ నాకోసారి చూపించు...' అంటూ అతడి చేతిలోని పత్రాన్ని తీసుకుని చూశారు. మొదటి పేరు 'శ్రీకృష్ణదేవరాయలు' అని ఉంది. 'ఏంటీ... నేను అమాయకుడినా?' అని అడిగారు రాయలవారు. 'ముక్కూ మొహం తెలియని వ్యక్తికి పదివేల బంగారు నాణేలు ఇచ్చి, మోసపోయిన మీరు అమాయకులేగా ప్రభూ!' అన్నాడు రామలింగడు. 'ఏమో... ఆ వర్తకుడు నేడో... రేపో... వస్తాడేమో... రాడని నువ్వెలా చెప్పగలవు?' అని కాస్త కోపంగానే అన్నారు రాయలు. 'ప్రభూ అతడు ఒకవేళ వస్తే... మీ పేరు చెరిపేసి... ఆ స్థానంలో ఆ వర్తకుడి పేరు రాస్తా' అని అన్నాడు తెనాలి. రాయలవారికి రామలింగడి మాటల అంతరార్థం అర్థమైంది. 'నిజంగానే నేను కాస్త తొందరపాటుతో వ్యవహరించాను. ఇకపై ఆలోచించకుండా, ఆస్థానంలోని తెనాలిలాంటి తెలివైన వ్యక్తుల సలహాలు, సూచనలు తీసుకోకుండా ఏ ముఖ్యమైన నిర్ణయమూ తీసుకోను' అని తన మనసులో అనుకున్నారు. కాసేపు రాజు మౌనంగా ఉండిపోవడంతో... ఆ జాబితాలో ఆయన పేరు చెరిపేసి 'వాస్తవాలను గ్రహించారు కాబట్టి. ఇప్పుడిక మీరు అమాయకులు కాదు' అన్నాడు రామలింగడు. రాయలవారు నవ్వుతూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## బొబ్బట్లతో... ఏడాదికి రూ.18 కోట్లు!



అతడు... పన్నెండేళ్లకే పనిలో చేరాడు. వయసు పెరిగేకొద్దీ మనసుకు అనిపించింది చేయడం మొదలుపెట్టాడు. కానీ ఎందులోనూ ఊహించిన ఫలితం కనిపించలేదు సరికదా ఇంకా ఏం చేస్తే జీవితంలో స్థిరపడొచ్చు అనే తపన మొదలైంది. చివరకు చిన్న ప్రయోగం చేశాడు. అదే ఇప్పుడతడికి కోట్ల రూపాయల్ని తెచ్చిపెడుతోంది. ఆ నిత్య శ్రామికుడి పేరు కేఆర్ భాస్కర్... అతడు చేసిన ప్రయోగం...బొబ్బట్ల తయారీ. అవును... బొబ్బట్లూ, సంప్రదాయ చిరుతిళ్లనూ అమ్ముతూ ఏడాదికి దాదాపు పద్దెనిమిది కోట్ల రూపాయల లాభాలను అందుకుంటూ ఎందరికో స్ఫూర్తినిస్తున్నాడీ కన్నడ వ్యాపారి.

ప్రాంతాన్ని బట్టి బొబ్బట్లను హోళిగె, ఒబ్బట్టు, పూరన్‌పోలీ, భక్ష్యం, పోలె... అంటూ రకరకాల పేర్లతో పిలుస్తాం. పండుగలూ, పూజలూ, ప్రత్యేక వేడుకల సమయంలో వడ్డించే ఈ బొబ్బట్టుపైన రెండు చెంచాల నెయ్యి వేసుకుని తింటే ఎంత కమ్మగా ఉంటుందో భోజన ప్రియులకే తెలుసు. అలాంటి బొబ్బట్టును 'భాస్కర్స్ మనె హోళిగె' పేరుతో దాదాపు పాతిక రకాల రుచుల్లో అందిస్తూ ఏడాదికి పద్దెనిమిది కోట్ల రూపాయల టర్నోవరు సాధిస్తున్నాడు భాస్కర్. నిజానికి భాస్కర్ జీవితం చిన్నప్పటి నుంచీ ముళ్లదారే. అతడి స్వస్థలం కర్ణాటకలోని కుందాపూర్. తండ్రి చిన్నప్పుడే కుటుంబాన్ని వదిలేసి వెళ్లిపోవడంతో తల్లి లచ్చుమ్మ షెట్టి భాస్కర్‌ను తీసుకుని బెంగళూరుకు మకాం మార్చింది. అప్పటికి కేవలం అయిదో తరగతి మాత్రమే పూర్తిచేసిన భాస్కర్ ఆర్థిక పరిస్థితుల కారణంగా తనకెంతో ఇష్టమైన చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టేసి... ఓ హోటల్‌లో క్లీనర్‌గా చేరాడు. అక్కడ బల్లలు తుడుస్తూ, పాత్రలు తోముతూ తనకొచ్చిన జీతాన్ని తెచ్చి తల్లి చేతిలో పెట్టేవాడు. భాస్కర్‌కు డ్యాన్సంటే చాలా ఇష్టం. అందుకే రోజంతా హోటల్‌లో పనిచేస్తున్నా సరే.. ఖాళీ దొరికినప్పుడల్లా దగ్గర్లోని ఓ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్లిసరదాగా నేర్చుకునేవాడు. బదులుగా తనకు వచ్చిన డ్యాన్స్‌ను అక్కడున్న పిల్లలకూ నేర్పించేవాడు. ఏడెనిమిదేళ్లు గడిచేసరికి సొంతంగా ఏదయినా చేయగలిగితే ఇంకాస్త ఎక్కువ సంపాదించొచ్చనే ఆలోచనతో చిన్న పాన్‌షాప్‌ను పెట్టాడు. ఎవరూ సరిగ్గా రాక దాన్ని మూసేయాల్సిన పరిస్థితి వచ్చింది. చివరకు మిగిలిన డబ్బుతో చిన్న బండిని పెట్టుకుని పానీపూరీ, చాట్ అమ్మేవాడు. వాటితోనూ పెద్దగా ఆదాయం రాలేదు. పైగా ఆ బండినీ ఎవరో దొంగిలించారట. ఉన్న ఒక్క ఆధారమూ పోవడంతో జీవితం మళ్లీ మొదటికి వచ్చింది. దాంతో ఏదయినా కొత్తగా చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ నిర్ణయమే అతడి జీవితాన్ని మలుపుతిప్పింది. పాతిక రుచుల్లో తయారుచేస్తూ...తమ దగ్గర బొబ్బట్లకు ఉన్న ఆదరణను గుర్తించిన భాస్కర్ ఇంట్లోనే వీటిని తయారుచేసి ప్యాకెట్లలో పెట్టి బెంగళూరు చుట్టుపక్కల ప్రాంతాల్లోని దుకాణాలకు వేయడం మొదలుపెట్టాడు. కొన్నిరోజులకు ఓ ఛానల్‌లో వంటలపోటీ జరుగుతుంటే సరదాగా పాల్గొన్నాడు. అక్కడ బొబ్బట్లను నాలుగైదు రుచుల్లో తయారుచేసి చూపించడంతో భాస్కర్ గురించి అందరికీ తెలిసింది. ఆ ప్రోగ్రాంను చూసిన స్నేహితుడు..రుచి, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూబొబ్బట్లకూ ఓ బ్రాండ్ సృష్టించమంటూ సలహా ఇవ్వడంతో ధైర్యం చేసి 'భాస్కర్స్ మనె హోళిగె' పేరుతో చిన్న స్టోర్‌ను తెరిచాడు. కల్తీలేని పదార్థాలతో రకరకాల రుచుల్లో బొబ్బట్లను చేయడంతో...ఆహార ప్రియులు ఫిదా అయిపోయారు. సంవత్సరాలపాటు తాను పడిన



కష్టానికి ఫలితం కనిపించడంతో దీన్ని విస్తరించేందుకు సిద్ధమైన భాస్కర్... చాలా తక్కువ సమయంలోనే కర్ణాటకలో ఇరవైమూడు స్టోర్లను ఏర్పాటు చేసే స్థాయికి చేరుకున్నాడు. తరువాత మహారాష్ట్రలోనూ 'పూరన్‌పోలీ ఘర్' పేరుతో ఆరు స్టోర్లను తెరిచి మరికొన్నింటిని ఫ్రాంచైజీలుగా ఇచ్చాడు. లైవ్ కిచెన్ ఏర్పాటు చేసి... పైనాపిల్, పనస, కొబ్బరి, డ్రైఫ్రూట్స్, కోవా, చాక్లెట్, స్పైసీదాల్.. ఇలా పాతిక రుచుల్లో అప్పటికప్పుడు వేడివేడిగా బొబ్బట్లు తయారుచేసేందుకు షెఫ్‌లను నియమించాడు. అదనంగా స్వీటూహాటూ కలిపి దాదాపు నాలుగు వందల రకాల చిరుతిళ్లనూ అమ్ముతున్నాడు. వీటన్నింటితోనే ఏడాదికి పద్దెనిమిది కోట్ల రూపాయల టర్నోవరును అందుకుంటున్నాడు.

# తెలుగమ్మాయి చిల్లింగ్ ఫోజ్



టాలీవుడ్‌లో తెలుగు అమ్మాయిలు రాణించలేని పరిస్థితులు ఉన్న ఈ సమయంలో ఈషా రెబ్బ ఇండస్ట్రీలో అడుగు పెట్టి మెల్ల మెల్లగా మంచి పేరు తెచ్చుకుంటుంది. తెలుగు అమ్మాయి అయిన ఈషా రెబ్బ మెల్ల మెల్లగా చిన్న హీరోలు, మీడియం రేంజ్ హీరోలకు జోడీగా నటిస్తూ వస్తుంది. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ అనే సినిమాతో 2012 లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ అంతకు ముందు ఆ తర్వాత సినిమాతో మెయిన్ లీడ్ గా గుర్తింపు దక్కించుకుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్దకాలం అయినా కూడా ఈ అమ్మడికి దక్కాల్సిన ఆఫర్లు దక్కలేదని చెప్పాలి.హీరోయిన్ గా సినిమాల్లో తక్కువ కనిపించినా కూడా సోషల్ మీడియాలో మాత్రం బాలీవుడ్ ముద్దుగుమ్మలకు పోటీ అన్నట్లుగా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ చిల్లింగ్ మూమెంట్ ఫోటోలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో చేస్తేనే నెట్టింట ఆధరణ కనిపిస్తుంది. కానీ ఈ అమ్మడు నిండైన ఔట్ ఫిట్ ఫోటోలకి కూడా మంచి రీచ్ ఉంటుంది. విభిన్నమైన హెయిర్ స్టైల్ లో ఈషా రెబ్బ చాలా క్యూట్ గా చూస్తూ ఆకట్టుకుంది. చూపు తిప్పనివ్వడం లేదంటూ కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒక యంగ్ హీరోకు జోడీగా నటిస్తుంది. ఆ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో ఉండే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. మరో వైపు స్టార్ హీరోల సినిమాల్లో సెకండ్ హీరోయిన్ పాత్రలు వస్తున్నా కూడా ఈ అమ్మడు పట్టించుకోవడం లేదని సమాచారం అందుతోంది.

# బౌన్సర్లు ఓవరేక్షన్ తగ్గించాలి!



సెలబ్రిటీలంటే అభిమానులు మీదపడటం సహజం. సెల్ఫీల కోసం ఎగబడటం అంతే సహజం. ఆ విషయంలో హీరోలెప్పుడు సహనం కోల్పోయి ప్రవర్తించారు. వీలైతే దగ్గరకు పిలిచి ఓ సెల్ఫీ ఇస్తారు. లేదంటే ఓ చిరునవ్వుతో సరిపెడతారు. అదీ కుదరకపోతే కామ్ గా వెళ్లిపోతారు తప్ప మీద పడ్డారని సీరియస్ అవ్వడం వంటివి పెద్దగా చోటు చేసుకోవు. వీపరితమైన క్రౌడ్ ఉంటే? తప్ప వీలైనంత వరకూ వాళ్లకి ఓ ఫోటో ఇవ్వడానికే చూస్తుంటారు.అయితే హీరోల పక్కన ఉండే బాడీగార్డుల ఓవరేక్షన్ కి అభిమానులు అభాసుపాలు అవ్వాల్సి వస్తోంది అన్నది వాస్తవం. నిన్నటి రోజున నాగార్జునతో ఓ ఫోటో దిగడం కోసం ఓ అభిమాని ఎయిర్ పోర్టులో ప్రయత్నించిన సంగతి తెలిసిందే. ఆ అభిమానిని నాగార్జున గమనించలేదు. ఆయన నడుచుకుంటూ వెళ్లిపోతుండగా అభిమానం చాటే ప్రయత్నం చేసాడు. అది నాగార్జున గమనించ లేదు.కానీ బౌన్సర్ మాత్రం ఆ అభిమాని రెక్క పట్టుకుని నిర్లక్ష్యంగా కిందకి విసిరేసే ప్రయత్నం మాత్రం ఎంతో హేయమైన చర్య. ఎయిర్ పోర్టులో జనాలు లేరు. నాగార్జున తో ఫోటోలు దిగాలని ఎగబడిన వారు అక్కడ లేరు. కానీ బాడీగార్డ్ ఓవరేక్షన్ మాత్రమే కనిపించింది. ఆ బాడీగార్డ్ నాగార్జునకు ఒక్క మాట చెప్పి ఫోటో తీయించే అవకాశం ఉన్నా? ఆ ఛాన్స్ తీసుకోలేదు.అదే నాగార్జున గమనించి ఉంటే ఫోటో ఇచ్చేవారు. ఆ సన్నివేశం నెట్టింట వైరల్ అవ్వడంతో స్వయంగా క్షమాపణలు చెప్పారు నాగ్. దానికి కారణం బౌన్సర్. పక్కకు నెమ్మదిగా నెట్టొచ్చు. కానీ తోసేసి విసిరేయాల్సినంత అవసరం అక్కడ లేదు. భారీ ఎత్తున అభిమానులున్నప్పుడు అలాంటి పనులు ఎలాగూ చేస్తారు. ఆ మాత్రం దానికి ఎందకంత ఓవరేక్షన్ అంటూ సదరు బౌన్సర్ పై నెటి జనులు మండిపడుతున్నారు. బౌన్సర్లు ఇలాంటి చర్యలకు దిగడం కొత్తేం కాదు. గతంలో చాలా మంది హీరోల విషయంలోనూ ఇలా జరిగింది. వాళ్లను స్పాట్ లోనే కొంత మంది హీరోలు హెచ్చరించడం జరిగింది.

# బెల్లంకొండ 'వామన'.. అవి కూడా బాగున్నాయి!



వామనతో పాటు ఉద్భవ మరియు హైందవ టైటిల్స్ ను లుధీర్ సినిమా కోసం పరిశీలిస్తున్నారట. మూడు టైటిల్స్ లో ఒక టైటిల్ ను కన్ఫర్మ్ చేయడం యూనిట్ సభ్యులకు పెద్ద టాస్క్ గా మారింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కెరీర్ ఆరంభం నుంచి కూడా సక్సెస్ ఫ్లాప్స్ ని పట్టించుకోకుండా వరుసగా సినిమాలు చేస్తూ వెళ్తున్నాడు. ఈయన లక్ ఏంటో కానీ ఫ్లాప్స్ పడ్డా మంచి సినిమా ఆఫర్లు దక్కుతున్నాయి. బాలీవుడ్ లో చత్రపతి అట్టర్ ఫ్లాప్ అయ్యింది. అయినా కూడా తెలుగు లో మూడు సినిమాలు చేస్తున్నాడు. ఇప్పటికే టైసన్ నాయుడు సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకున్నట్లుగా సమాచారం అందుతోంది. మరో వైపు కౌశిక్ దర్శకత్వంలో కిష్కింద పూరి సినిమాను చేస్తున్నాఉడ. మరో వైపు లుధీర్ అనే కొత్త దర్శకుడి దర్శకత్వంలో ఒక సినిమా ను చేస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చిన విషయం తెల్సిందే. లుధీర్ దర్శకత్వంలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న సినిమాకు 'వామన' అనే పవర్ ఫుల్ టైటిల్ ను పరిశీలిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా మరో రెండు టైటిల్స్ కూడా ఈ సినిమాకు ప్రచారం జరుగుతున్నాయి. ఆ రెండు కూడా భలే ఉన్నాయంటూ యూనిట్ సభ్యులు మాట్లాడుకుంటున్నారు. వామనతో పాటు ఉద్భవ మరియు హైందవ టైటిల్స్ ను లుధీర్ సినిమా కోసం పరిశీలిస్తున్నారట. మూడు టైటిల్స్ లో ఒక టైటిల్ ను కన్ఫర్మ్ చేయడం యూనిట్ సభ్యులకు పెద్ద టాస్క్ గా మారింది. వామన టైటిల్ తో వెళ్లాలని కొందరు అంటూ ఉంటే కథకు తగ్గట్లుగా ఉంటుందని హైందవ వైపు కొందరు మొగ్గు చూపుతున్నారట. మొత్తానికి హీరో బెల్లకొండ సాయి శ్రీనివాస్ ఎలా అయితే స్టార్ హీరోయిన్స్ ని పడుతాడో అలాగే చాలా మంచి టైటిల్స్ ను కూడా పడుతున్నాడు అంటూ నెటిజన్స్ మరియు మీడియా సర్కిల్స్ వారు కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే లుధీర్ దర్శకత్వంలో సాయి శ్రీనివాస్ చేయబోతున్న మూవీ టైటిల్ ను ఫైనల్ చేసే అవకాశాలు ఉన్నాయి.

# హిట్ ఫ్రాంచైజీకి సీక్వెల్-ఇది పార్ట్-4!



ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఈ విషయాన్ని రివీల్ చేసారు.' ఇప్పటికే స్క్రిప్ట్ సిద్దంగా ఉంది. ఇందులో నటనటులు కొత్త వాళ్లు ఉంటారు. బాలీవుడ్ లో 'రేస్' ఫ్రాంచైజీ ఎంత పెద్ద సక్సెస్ సాధించిందో చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటివరూ రిలీజ్ అయిన మూడు భాగాలు బంపర్ హిట్టు అందుకున్నాయి. దీంతో రేస్ ఫ్రాంచైజీ అంటే మార్కెట్ లో ఓ బ్రాండ్ గా మారిపోయింది. యాక్షన్ ప్రియుల్ని అత్యద్భుతంగా అలరించిన చిత్రమిది. మొదటి రెండు భాగాలకు అబ్బాస్ మస్తాన్ దర్శకత్వం వహించగా మూడవ భాగాన్ని మాత్రం రొమోయో డిసౌజ్ దర్శకత్వం వహించారు. దర్శకుడు మారినా సినిమాలో వేవ్ ఏ మాత్రం తగ్గలేదు. ఆ సినిమాల విజయంతో వాళ్లకు మంచి పేరొచ్చింది. ఇక మూడవ భాగంలో సల్మాన్ తో పాటు అనీల్ కపూర్, బాబి డియోల్, జాక్వెలిన్ పెర్నాండేజ్ తదితరులు కీలక పాత్ర పోషించిన క్రైమ్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షమే కురిపించింది. ఈ నేపథ్యంలో తాజాగా హిట్ ఫ్రాంచైజీకి నాల్గవ భాగాన్ని చిత్ర నిర్మాతల్లో ఒకరైన రమేష్ తరానీ ప్రకటించారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఈ విషయాన్ని రివీల్ చేసారు.' ఇప్పటికే స్క్రిప్ట్ సిద్దంగా ఉంది. ఇందులో నటనటులు కొత్త వాళ్లు ఉంటారు. సల్మాన్ ఖాన్ ఇందులో భాగమవుతాడా? లేదా? అన్నది ఇప్పుడే చెప్పలేను. ఈ ఏడాది చివరికల్లా ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుంది.

# లెజెండ్ మ్యాన్లీ లుక్ దించేసాడే!



కానీ ఆ సినిమా మాత్రం ఆశించిన ఫలితాన్ని వ్వలేదు. దీంతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ కి గురయ్యాడు. బిజినెస్ మ్యాన్ శరవణన్ ఆ రంగంలో ఎంత సక్సెస్ అయ్యాడో? కళారంగంలోనూ అలా సక్సెస్ అవ్వాలని 50 ఏళ్ల వయసులో మ్యాకప్ వేసుకున్న సంగతి తెలిసిందే. రెండేళ్ల క్రితం ది లెజెండ్ అనే సినిమా చేసాడు. ఆ సినిమాని ఏ రేంజ్ లో ప్రమోట్ చేసారో తెలిసిందే. కోలీవుడ్ దిగ్గజాలతో శరవణన్ కోసం దిగొచ్చారంటే? బిజినెస్ మ్యాన్ గా అతడి రేంజ్ ఏంటన్నది చెప్పొచ్చు. కానీ ఆ సినిమా మాత్రం ఆశించిన ఫలితాన్ని వ్వలేదు. దీంతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ కి గురయ్యాడు. అతడి లుక్ పై రకరకాల ట్రోలింగ్ లు తెరపైకి వచ్చాయి. కానీ శరవణన్ వేటిని పట్టించుకోలేదు. తన టార్గెట్ వైపు ప్రయాణం కొనసాగించారు. తాజాగా కొత్త సినిమాను ప్రకటించారు. దాదాపు రెండేళ్ల తర్వాత మళ్లీ మ్యాకప్ వేసుకున్నారు. గరుడన్ అనే పవర్ ఫుల్ టైటిల్ తో దుర్రై సెంథిల్ కుమార్ దర్శకత్వంలో ఈ సినిమా చేస్తున్నారు. పూజా కార్యక్రమాలతో నేడు ఈ సినిమా షూటింగ్ మొదలైంది. ఈ సందర్భంగా శరవణన్ న్యూలుక్ ని లాంచ్ చేసారు. ఇందులో లుక్ పూర్తిగా డిఫరెంట్ గా ఉంది.

# 1000 కోట్ల దర్శకుడిని బన్ని కాదనడానికి కారణం?



1000 కోట్ల వసూళ్లతో సంచలనం సృష్టించిన సినిమాని తెరకెక్కించాడు అట్లీ. కింగ్ ఖాన్ షారూఖ్ కి కెరీర్ బెస్ట్ హిట్ చిత్రాన్ని అందించాడు. రొటీన్ కమర్షియల్ ఎంటర్ టైనర్ ని తెరకెక్కించినా కానీ, అట్లీ బ్లాక్ బస్టర్ అందించడంతో ఆ తర్వాత అతడి పేరు మార్మోగిపోయింది. అదే సమయంలో అట్లీ తదుపరి చిత్రం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో ఉంటుందని ప్రచారం సాగింది.అప్పటికే అట్లీతో బన్ని సమావేశాలు కొనసాగుతున్నాయి. అట్లీతో అల్లు అర్జున్ పలుమార్లు కథా చర్చలు సాగించారు. కానీ ఏమైందో ఇంతలోనే ఈ కాంబినేషన్ కొనసాగదు అంటూ వార్తలు వచ్చాయి. అట్లీ ఏకంగా 80 కోట్ల పారితోషికం డిమాండ్ చేయడంతో గీతా ఆర్ట్స్ వద్దనుకుందని విస్తృతంగా ప్రచారమైంది. కానీ ఇదొక్కటే కారణమా? లేక ఇంకేదైనా రీజన్ ఉందా? అంటూ ఆరాలు కొనసాగుతున్నాయి.అయితే ఈ కాంబినేషన్ సెట్టవ్వకపోవడానికి మరో కొత్త కారణం వినిపిస్తోంది. నిజానికి అట్లీ రాసుకున్న కథ బన్నీకి సెట్టవ్వలేదని తెలుస్తోంది. ఇందులో ఇద్దరు ప్రధాన హీరోలు ఉంటారు. బన్నీతో పాటు ఇంచుమించు సమ ప్రాధాన్యం ఉన్న పాత్రలో వేరొక హీరో నటించాల్సి ఉంటుంది. ఎవరైనా బాలీవుడ్ స్టార్ ని దీనికోసం ఎంపిక చేయడం ద్వారా హిందీ మార్కెట్ ని కూడా కొల్లగొట్టాలని అట్లీ తెలివిగా ఈ కథను రాసుకున్నాడు. కానీ బన్నీ దీనిని కాదనుకున్నాడు.బన్ని ఇద్దరు హీరోల స్క్రిప్ట్ ని వద్దనుకోవడానికి కారణం లేకపోలేదు. ఆర్.ఆర్.ఆర్ లో రామ్ చరణ్-ఎన్టీఆర్ లను డైరెక్ట్ చేసిన రాజమౌళి ఆ ఇద్దరి పాత్రల్ని బ్యాలెన్స్ చేయడంలో వందశాతం సఫలం కాలేదని అభిమానుల్లో చర్చ సాగింది. తారక్ ఫ్యాన్స్ కొంత అసంతృప్తిని వ్యక్తం చేసారని కూడా గుసగుస వినిపించింది. అందుకే అలాంటి తప్పిదం జరగకుండా బన్ని ముందే జాగ్రత్త తీసుకున్నాడని ..ఎవరైనా బాలీవుడ్ హీరోతో కలిసి నటించేందుకు తనకు అభ్యంతరం లేకపోయినా కానీ, ఇద్దరు హీరోల స్క్రిప్టు వల్ల ఏదైనా తేడా కొడితే పరిస్థితి మరోలా ఉంటుందని బన్ని భావించాడట. అదే గాక అట్లీ జవాన్ లాంటి మరో రెగ్యులర్ కమర్షియల్ స్క్రిప్టునే వినిపించడం కూడా వైదొలగడానికి కారణం అయ్యుండొచ్చన్న ఊహాగానాలు లేకపోలేదు.బన్ని ఇద్దరు హీరోల స్క్రిప్ట్ ని వద్దనుకోవడానికి కారణం లేకపోలేదు. ఆర్.ఆర్.ఆర్ లో రామ్ చరణ్-ఎన్టీఆర్ లను డైరెక్ట్ చేసిన రాజమౌళి ఆ ఇద్దరి పాత్రల్ని బ్యాలెన్స్ చేయడంలో వందశాతం సఫలం కాలేదని అభిమానుల్లో చర్చ సాగింది. తారక్ ఫ్యాన్స్ కొంత అసంతృప్తిని వ్యక్తం చేసారని కూడా గుసగుస వినిపించింది. అందుకే అలాంటి తప్పిదం జరగకుండా బన్ని ముందే జాగ్రత్త తీసుకున్నాడని ..ఎవరైనా బాలీవుడ్ హీరోతో కలిసి నటించేందుకు తనకు అభ్యంతరం లేకపోయినా కానీ, ఇద్దరు హీరోల స్క్రిప్టు వల్ల ఏదైనా తేడా కొడితే పరిస్థితి మరోలా ఉంటుందని బన్ని భావించాడట. అదే గాక అట్లీ జవాన్ లాంటి మరో రెగ్యులర్ కమర్షియల్ స్క్రిప్టునే వినిపించడం కూడా వైదొలగడానికి కారణం అయ్యుండొచ్చన్న ఊహాగానాలు లేకపోలేదు. ఇక అట్లీ ఇదే స్క్రిప్టుతో సల్మాన్ ఖాన్ ని సంప్రదించి ఒప్పించాడు. ఇందులో మరో హీరోగా సౌత్ హీరో కోసం సెర్చ్ చేస్తున్నాడని కూడా టాక్ ఉంది. అయితే దీనికి సంబంధించి అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# గణేష్ నీ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి









**- ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలి..**
**వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు**

**ఖమ్మం /వైరా సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్):** వైరా మండల పరిషత్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పాల్గొని భక్తి శ్రద్ధలతో వినాయకుని దర్శించుకుని పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కుల మత బేధం లేకుండా ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలకు ఉండాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని వారు అన్నారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమం లో గణేష్ వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజలకు తీరని లోటు..

**- జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం గోపాలపేటలో ఇటీవల మరణించిన సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి వర్ధంతి సభ నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరి అభ్యున్నతి కోసం వారి కోసం అవసరమైన చట్టాలను రాబట్టటంలో చట్టసభలలో ఆయన పని చేసిన తీరు తను నమ్మిన మార్క్స్ ఇచ్చే సిద్ధాంతం కోసం తమ సమాజం కోసం తన పుట్టిన వర్గాన్ని వదులుకొని పనిచేసిన మేధావి సీతారాం ఏచూరి అని అన్నారు. ఢిల్లీ జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో మూడుసార్లు వరుసగా గోల్డ్ మెడల్ పొందిన మహా మేధావి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఉద్యమాన్ని ప్రభావితం చేసే అంశాలను చర్చించి దిశా నిర్దేశం చేసినటువంటి సీతారాం ఏచూరి ఈరోజు మన మధ్య లేకపోవడం పార్టీ అత్యంత క్లిష్ట కాలంలో అఖిల భారత కార్యదర్శిగా పనిచేసిన సుందరయ్య వారసుడు కామ్రేడ్ ఏచూరి తన ప్రసంగంతో ప్రతిపక్ష పార్టీలను సైతం ఆకట్టుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు గోపాలపేట శాఖ కార్యదర్శి పేరసాని వెంకటయ్య కూచిపూడి రమేష్ పులి వెంకట నరసయ్య వచ్చింతల చెన్నయ్య కూచిపూడి గోపాలరావు ఆలస్యం బుచ్చయ్య నున్న శ్రీనివాసరావు సుంకర కృష్ణయ్య అమర్లపూడి బావ అని సూదా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

**- మున్సిపల్ కమిషనర్ వేణు**

**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీలో పర్యావరణాన్ని పరిరక్షించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వేణు కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ర్యాలీ చేపట్టారు. స్వచ్ఛభారత్ ను ప్రతి ఒక్కరూ పాటించాలని మున్సిపల్ అధికారులు సిబ్బంది చే కమిషనర్ వేణు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు పర్యావరణాన్ని పరిరక్షించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. స్వచ్ఛభారత్ ద్వారా గాంధీజీ కన్న కలలను నిజం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా సేవ చేయాలని కోరారు. నిరంతరం పట్టణ ప్రజలు పర్యావరణాన్ని పరిరక్షించి వాయు కాలుష్యాన్ని నివారించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు సిబ్బంది స్వచ్ఛభారత్ ను విజయవంతం చేయాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణు, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.




# రూ.1.11 లక్షలకు గణేష్ కమిటీ లడ్డును కైవసం చేసుకున్న తన్నీరు తేజ



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 18 / అక్షరం న్యూస్ :** గణనాథుని ఆశీస్సులు ప్రజలందరికీ ఇవ్వాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ వార్డు కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ వార్డు ఇందిరమ్మ కాలనీలో లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో తన్నీరు మాధవ్, లక్ష్మీల కుమారుడు తేజ రూ.1,11 లక్షలకు దక్కించుకున్నాడు. కలశంను కృష్ణవేణి కుమారులు విశాల్, వాసులు రూ.69 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకట్ స్వామి, అశోక్ గౌడ్, శ్రీధర్, వెంకటేష్, ప్రకాష్ గౌడ్, హిరాలాల్ నాయక్, గోవింద్ నాయక్, యాదగిరి, విజయ్, రవి నాయక్, లింగరాజు, లక్ష్మణ్, రవి, గోపాల్ నాయక్, చారి, గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి తోటి విద్యార్థుల చేయూత

**- రూ పదివేలు అందించి అండగా నిలిచిన స్నేహితులు**



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మున్సిపల్ 10వ వార్డు పరిధిలోని రంగంపల్లికి చెందిన జంపయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో 2003 జంపయ్యతో కలిసి చదువుకున్న తోటి విద్యార్థులు అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకున్నారు. అలాగే మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు జంపయ్య ఆకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. జంపయ్య కుటుంబానికి 10 వేల 600 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాజీ యూత్ లడ్డును రూ.1.12 లక్షలకు దక్కించుకున్న ముద్దం అశోక్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 18 / అక్షరం న్యూస్ :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శివాజీ యూత్ లడ్డు లక్ష 12,000 వేలకు ముద్దం అశోక్ రెడ్డి దక్కించుకున్నారు. ముద్దం అశోక్ రెడ్డి మూడోసారి లడ్డును దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## విద్యార్థి దశలోనే క్రీడలపై ఆసక్తిని పెంపొందించాలి

**- పడమటి శ్రీధర్ రెడ్డి**




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 18 / అక్షరం న్యూస్ :** విద్యార్థి దశలోనే విద్యార్థులను క్రీడా రంగం వైపు సైతం ఆకర్షించేలా కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని శివరాంపల్లి పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం జోనల్ స్థాయి కబడ్డీ పోటీలలో శివరాంపల్లి ఉన్నత పాఠశాల బాలుర బాలికలకు ప్రథమ, ద్వితీయ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులను చిన్ననాటి నుంచే చదువుతోపాటు క్రీడా రంగాలలో మెలకువలను నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువుతోపాటు దేశానికి క్రీడాకారులు అవసరమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు మెమొంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎం ప్రభాకర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సునీతా రెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కిషన్, పిఈటిలు గంగానాయక్, జ్యోతి, సుదర్శన్, నరసింహ చారి, జనార్ధన్ చారి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెూటల్ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే

**- బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర**
**- నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటల్కు కేవలం 10000 జరిమానా విధించడం ఏంటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.**
**- హెూటల్లో పైన చర్యలకు వెనకడుతున్న అధికారులు**
**- హెూటళ్లపైన నిత్యం తనిఖీలు జరపాలని స్థానికులు కోరుతున్నారు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 18 / అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో హెూటల్ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందేనని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. బుధవారం హైదర్‌షాకోట్ శాంతినగర్‌లోని శ్రీ రమణ మహర్షి ఫుడ్ కోర్టును కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో హెూటల్ యజమానులు ప్రభుత్వ నిబంధనలకు మేరకు ఆహార పదార్థాలను నాణ్యతతో అందించాలన్నారు. వినియోగదారులను దృష్టిలో ఉంచుకొని ఆహారంలో నాణ్యతకు ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఫుడ్‌కోర్టు నిర్వాహకునికి రూ.10 వేల జరిమానాను కమిషనర్ శరత్‌చంద్ర విధించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్, శానిటరీ జవాన్లు మల్లేష్, నరేందర్, రాము, శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.



## భద్రాచలం గ్రామ పంచాయితీని ఒకే పంచాయతీగా ప్రకటించి ఎన్నికలు నిర్వహించాలి

**- స్థానిక పోరాటాలకు సిద్ధమవుతున్న సిపిఎం**
**- సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 18/ అక్షరం న్యూస్ :** భద్రాచలం గ్రామపంచాయతీకి తక్షణమే ఒకే పంచాయితీగా ఎన్నికలు నిర్వహించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పోరాటాలకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం పార్టీ శాఖ మహాసభల ప్రారంభోత్సవ సందర్భంగా గొల్ల బజార్ శాఖ మహాసభ ప్రారంభ సూచికంగా పార్టీ జెండాని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తక్షణమే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, పట్టణాన్ని వరద నుంచి కాపాడే కరకట్టను గుండాల వరకు పొడిగించాలని ఎత్తు పెంచాలని కోరారు. భద్రాచలం పక్కనే ఉన్న ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపాలని కోరారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై స్థానిక మహాసభలలో తీర్మానాలు చేసి పోరాటాలకు సిద్ధమవుతున్నట్లుప్రకటించారు. సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారామ ఏచూరి చిత్రపటానికి జిఎస్ శంకర్రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి నర్సారెడ్డి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి వార్డు కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, ఎన్ లీలావతి, పి సంతోష్ కుమార్, డి లక్ష్మి, ఎం నాగరాజు, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్, ఎస్ డి ఫిరోజ్, శాఖా కార్యదర్శి ఎస్ శేషగిరిరావు, ఫంక్షన్ హాల్స్ యూనియన్ నాయకులు బందు వెంకటేశ్వరరావు, ఎం వి బి ఎస్ నారాయణ, పళ్ళవర్తక సంఘం నాయకులు రాము బాలాజీ, వాసు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు

**- విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి**
**- హాజరైన ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మ్యాజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 18/ అక్షరం న్యూస్ :** పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో బుధవారం భద్రాచలం మండల సేవల కమిటీ ద్వారా న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. క్రాంతి విద్యాలయం చైర్మన్ పానుగంటి సమత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సమత మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు అందించటం ద్వారా చిన్నతనం నుంచి చట్టంపై అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం మెజిస్ట్రేట్ ఎమ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశం తమ పౌరులకు అనేక చట్టాలను అందించిందని, వీటిపై ప్రతి పౌరుడుకు అవగాహన ఉండాలని ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రైట్ టు ఎడ్యుకేషన్, బాల కార్మిక నిర్మూలన, పోక్సో, బాల్య వివాహాలు, వినియోగదారుల వ్యవస్థ, మాదకద్రవ్యాలు, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం వంటి అనేక విషయాలపై ఆయన మాట్లాడారు. ఆయా చట్టాలు ఏమి చెబుతున్నాయి అనే విషయమై మెజిస్ట్రేట్ అందరికి అర్థమయ్యే రీతిలో వివరించారు. చట్ట వ్యతిరేక కార్యాకలాపాలలో ఉంటే విద్యార్థుల భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలిగి అవకాశం ఉందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చైతన్య, పట్టణ ఎస్సై విజయలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు నాగ అంబేద్కర్, పడిసిరి శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది, ఇతర న్యాయవాదులు, పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనివాస సేవా సమితి లడ్డును రూ.1.25 లక్షలకు దక్కించుకున్న బండి దినేష్, జగన్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 18 / అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ బన్సీలాల్ నగర్ లోని శ్రీనివాస సేవా సమితి గణేష్ లడ్డను రూ.1.25 లక్షలకు బండి దినేష్, బండి జగన్ లు దక్కించుకున్నారు. 11 రోజులు ఘనంగా పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్, దేవేందర్ వర్మ, నాగరాజు, జగన్, బండి జగన్, అశోక్, రంగనాథ్ స్వనయ్, సాయి కిరణ్, వెంకటేష్, రాహుల్, సన్నీ చినూల, సుజీత్, ఉదయరాజ్‌గౌడ్, సాయి కిరణ్, వివేక్, శివ, రోహిత్, శ్రీనివాస సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట్ చెరువులో మహిళ మృతదేహం లభ్యం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 18 / అక్షరం న్యూస్ :** అనుమానాస్పద స్థితిలో ఓ యువతి మృతదేహం గండిపేట్ చెరువులో లభ్యమైన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మురళీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. నెమలి ఫామ్ హౌస్ సమీపంలోని గండిపేట్ చెరువులో ఓ మహిళ మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన మహిళ వయస్సు సుమారు 25 నుంచి 30 సంవత్సరాల మధ్యలో ఉండవచ్చని, మెరూన్ కలర్ టాప్, క్రీమ్ కలర్ లెగ్గిన్ ధరించి ఉన్నట్లు వివరించారు. మెడలో తాయత్తు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మహిళ 15 రోజుల క్రితమే చనిపోయి ఉండవచ్చిన, పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# జర్నలిస్టు సమ్మయ్య సేవలు చిరస్మరణీయం





**- టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**
**- సమ్మయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం..**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్):** జర్నలిస్టు అబ్బుగోని సమ్మయ్య సేవలు చిరస్మరణీయమని, జర్నలిస్టుల సంక్షేమ కోసం తన వంతు బాధ్యతగా పని చేశారని, సమ్మయ్య చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. వార్త స్టాఫ్ రిపోర్టర్ అబ్బు గోని సమ్మయ్య (48) అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందారు.
ఖమ్మం ముస్తఫా నగర్ లోని సమ్మయ్య ఇంటి వద్ద జరిగిన పెద్దకర్మ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు వార్త రీజినల్ మేనేజర్ జె. వెంకటరత్నం సూచన మేరకు ఖమ్మం వార్త బ్యూరో ఆకుతోట ఆదినారాయణ సారథ్యం లో పలువురు జర్నలిస్టులు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించి సమ్మయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ , వార్త ప్రత్యేక ప్రతినిధి మోహినిద్దీన్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, జర్నలిస్టులు టీఎస్ చక్రవర్తి, కొర కొప్పుల రాంబాబు, పిన్ని సత్యనారాయణ, కమతం శ్రీను, సాయిరాం, జీవన్ రెడ్డి, పులి శ్రీను, దిశ ఉపేందర్, మూర్తి, మురళి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట చరిత్ర దేశానికి దిక్సూచి..

**- సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు..**




**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్):** ఖమ్మం: మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది కమ్యూనిస్టుల ఎర్రజెండానేనని, సాయుధ పోరాట చరిత్ర దేశానికి దిక్సూచి అన్ని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నాడు స్థానిక సుందరయ్య భవనం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ కార్యక్రమంలో నున్న నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందన్నారు. మహత్తరమైన, త్యాగపూరితమైన సాయుధ పోరాటాన్ని మత పోరాటంగా చిత్రీకరిస్తూ నేటి ఆర్ఎస్ఎస్ వారసులుగా ఉన్న బీజేపీ లబ్ధి పొందే కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ గడ్డపై మతోన్మాదుల అటలు సాగవన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం కమ్యూనిస్టు యోధుల నేతృత్వంలో ఉద్యమించిన తీరు ప్రతిఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. ఆ మహత్తర పోరాటంలో 4500మంది యువ కమ్యూనిస్టులు ప్రాణాలు కోల్పోయారని, వారి ప్రాణ త్యాగ ఫలితం గానే పది వేల గ్రామాలను విముక్తి లభించిందని అన్నారు. పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేశారని, ఇంత పెద్ద మొత్తంలో భూమిని పంచిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదని, నాడు రైతాంగ పోరాటంలో పంచిన భూముల్లో నేటి పాలకులు మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. నాటి సాయుధ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిపిఎం సీనియర్ నాయకుడు ఏం సుబ్బారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వరరావు, వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీళ్లను వెంటనే విడుదల చేయాలి





**- నీళ్లు విడుదల చేసి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్...**
**- జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం గోపాలపేటలో సిపిఎం పార్టీ శాఖ మహాసభ దొడ్డ పిన్ని పాపయ్య ఇంటి వద్ద జరిగింది శాఖా మహాసభ ప్రారంభోత్సవ సూచికంగా పార్టీ పథకాన్ని సీనియర్ నాయకులు తాళ్ల భద్రయ్య ఆవిష్కరించారు. అనంతరం జరిగిన జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి అనేక అనేక చీడపీడల నుండి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక దిగుబడి తగ్గి నష్టపోయిన రైతులకు ఈ సంవత్సరం అధిక వర్షాలతో ముందుగానే ప్రాజెక్టులు నిండాయి ఫలితంగా వరి పైరు సాగుకు ఉత్సాహంతో సన్నద్ధమైన రైతులకు ఇటీవల వచ్చిన వరదలతో బలహీనంగా ఉన్న కాల్వగట్లు తెగిపోయాయని ఆ కాల్వ గట్ల పునరుద్ధరించడంలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా ఆలస్యం కావడంతో వరి పైరు నీరు లేకపోవడంతో ఎండిపోయాయని వెంటనే అధికారులు పర్యవేక్షణతో నీళ్లు విడుదల చేసి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో నూతన శాఖ కార్యదర్శిగా పెరసాని వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సభలో జిల్లా నాయకులు తాతా భాస్కరరావు మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు సేలం సత్యనారాయణ రెడ్డి నల్లమౌతు మోహన్ రావు షేక్ మస్తాన్ పులి కృష్ణయ్య కళ్యాణపు కృష్ణయ్య పులి వెంకట నరసయ్య ముచ్చింతల చెన్నయ్య చల్లా నాగేశ్వరరావు కూచిపూడి రమేష్ ఆలస్యం బుచ్చయ్య దొడ్డపిన్ని నాగేశ్వరరావు సుంకర కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం




**- బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 18 / అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని కార్పోరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సింగల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన, గార్బేజ్ వుల్నరాబుల్ పాయింట్స్ క్లీనింగ్, చెరువుల వద్ద క్లీనింగ్, ఖాళీ మందిర్ మెయిన్ రోడ్ లో ఉన్న షాప్ ల నిర్వాహకులకు వారికి ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణదారులకు జరిమానా విధించారు. మిడ్ సిటీ కాలనీ లో ఉన్న జీవీ పాయింట్ పరిశీలించి, క్లీన్ చేయించి బ్లీచింగ్ చల్లించారు. పెబెల్ సిటీ, పీరంచెరువు దగ్గర మాస్ క్లీనింగ్ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్ లో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్, శానిటరీ జవాన్లు సురేష్, నరేందర్, సుభాష్, రాము, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609